

జాతీయ జెండాను ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే జనార్దన్(ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రణాళికాబద్ధంగా ప్రగతి

నాలుగు ప్రధానాంశాలతో 15శాతం వృద్ధే లక్ష్యం
పేదరిక నిర్మూలన కోసం సీఎం ప్రతిష్టాత్మక కార్యక్రమాలు
మాదకద్రవ్యాల నుంచి యువతకు విముక్తి
త్వరలో వెలిగొండ తొలిదశ..
వచ్చే నెలలోపు గుండ్లకమ్మ గేట్లు పూర్తి
గత ప్రభుత్వంలో సాగిన భూదందాలపై నిగ్గు తేలుస్తాం
పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు
నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం
స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి స్వామి

ఒంగోలు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : పేదరిక నిర్మూలన, మౌలిక సౌకర్యాల అభివృద్ధి, వనరుల సమర్థ నిర్వహణ, ఈజ్ ఆఫ్ లివింగ్ అనే నాలుగు ప్రధానాంశాలను తీసుకొని 15శాతం వృద్ధే లక్ష్యంగా జిల్లా ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి వెల్లడించారు. సమర్థ పాలనను ప్రజలకు అందించేందుకు సీఎం చంద్రబాబు పలు ప్రతిష్టాత్మక కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. అలాగే మాదకద్రవ్యాల బారి నుంచి కాపాడేందుకు ప్రజలందరూ ఉద్యమించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకొని ప్రతి పౌరుడు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం జాతీయ పతాకాన్ని మంత్రి డాక్టర్ స్వామి ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి డాక్టర్ స్వామి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతోందన్నారు. కేంద్రప్రభుత్వం కూడా జిల్లాను వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్యాకేజీ కింద ఏటా రూ.50 కోట్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేలా గత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దుతోపాటు పాసుపుస్తకాలపై వ్యక్తుల చిత్రాల ముద్రణ విధానాన్ని తొలగించి రాజముద్రతో పుస్తకాల పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వకాలంలో జరిగిన భూస్కాంల నిగ్గుతేలుస్తామని మంత్రి డాక్టర్ స్వామి ప్రకటించారు. భూముల సర్వే రికార్డుల నమోదులో జరిగిన అక్రమాలు, అవకతవకలపై చర్యలు తీసుకుంటామన్నారు.

వెలిగొండ, గుండ్లకమ్మ పూర్తి

జిల్లాకు మంజూరైన స్కిల్ కాలేజీని ఒంగోలులోని ఐటీఐ కళాశాలలో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, మార్కాపురంలోని రూ.475 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం పురోగతిలో ఉందని చెప్పారు. హామీ ఇచ్చిన మేరకు మెగా డీఎస్సీలో భాగంగా జిల్లాలో 629 ఉపాధ్యాయ పోస్టులు త్వరలో భర్తీ చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ పేరుతో పౌష్టికాహారంతో కూడిన మంచి మధ్యాహ్న భోజనాన్ని 2.06లక్షల మందికి అందించనున్నట్లు చెప్పారు. తల్లికి వందనం పథకాన్ని త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. ఉచిత ఇసుక విధానంతో అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని కూలీలకు పనుల కల్పనతో పాటు నియోజకవర్గానికి రూ.15 కోట్ల వంతున మౌలిక రంగాల అభివృద్ధిపై చర్యలు తీసుకుంటామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్న డాక్టర్ స్వామి ఈ ఏడాది ఎనిమిది నెలల కాలానికి రూ.199 కోట్ల కేటాయింపు చేశామని, త్వరలో తొలిదశ పూర్తిచేస్తుందన్నారు. అలాగే గత ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యంతో కొట్టుకుపోయిన గుండ్లకమ్మ గేట్లు, స్పిల్‌వే మరమ్మతుల పనులు, సెప్టెంబరు ఆఖరులోగా పూర్తిచేసి నీరు అందిస్తామని స్పష్టం చేశారు.



గౌరవవందనం స్వీకరిస్తున్న మంత్రి స్వామి

భరతమాత వేషధారణలో చిన్నారి

జిల్లావ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, వివిధ సంస్థల ప్రాంగణాలలో జాతీయ పతాకం రెపరెపలాడింది. ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ప్రభుత్వ అధికారిక కార్యక్రమం కనులపండువగా సాగింది. జిల్లా మంత్రి స్వామి.. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు. జెండాను ఆవిష్కరించారు. అలాగే జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ ఉద్యోగులకు స్వామి ప్రశంసాపత్రాలను అందజేశారు.



చిన్నారుల నృత్యం



మంత్రితోపాటు నేతలు, అధికారులు



చేతి మీద జాతీయ జెండాను ముద్ర వేయించుకుంటున్న ముస్లిం యువతులు



ప్రథమ బహుమతి పొందిన వ్యవసాయ శాఖ శకటం

* వ్యవసాయ రంగానికి పెద్దపీట

వ్యవసాయ అనుబంధ రంగాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్న మంత్రి స్వామి కౌలు రైతుల పెరుగుదలను గుర్తించామన్నారు. జిల్లాలో 45వేల మందికి సాగు ధ్రువీకరణ పత్రాలు అందజేత లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. జిల్లాలో రూ.343 కోట్లతో 30వేల హెక్టార్లలో బిందుసేద్యం, రూ.7.79 కోట్లతో ఉద్యాన విస్తరణ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో వచ్చేనెల 1 నుంచి పశుగణన సర్వే చేయనున్నట్లు, అలాగే పశువుల షెడ్ల నిర్మాణాలకు రాయితీ భారీగా ఇవ్వనున్నట్లు చెప్పారు. సముద్రవేట నిషేధకాల భృతిని రూ.20వేలకు పెంపుతో పాటు ఆక్వా, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి, ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. వివిధవర్గాల ప్రజలకు సామాజిక పెన్షన్లు, మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీటను తమ ప్రభుత్వం వేస్తున్నదని మంత్రి తెలిపారు. అన్ని వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్న మంత్రి స్వామి విస్తృతంగా శిక్షణల ద్వారా ఉపాధి కల్పనా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

* నిరుపేదల ఆకలి తీరుస్తాం

సాగునీటి విద్యుత్, రోడ్లు, జాతీయ రహదారుల అభివృద్ధి, రైల్వేలైన్ పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి పనిచేస్తుందన్నారు. నిరుపేదల ఆకలిని తీర్చేందుకు గతంలో టీడీపీ ప్రభుత్వం పెట్టిన అన్న క్యాంటిన్‌ల 2019లో వచ్చిన ప్రభుత్వం మూసి వేసిందని తిరిగి వాటిని పునరుద్ధరిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని వివిధ పట్టణాలలో ఎనిమిది క్యాంటిన్‌ల పునరుద్ధరణకు రూ.54.30 లక్షలతో పనులు చేశారని శుక్రవారం ఒంగోలులో నాలుగు, చీమకుర్తిలో ఒకటి తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి స్వామి వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకోగా, వివిధ పాఠశాలల చిన్నారులు ప్రదర్శించిన దేశభక్తితో కూడిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ చూపిన 368 మందికి, అలాగే డీజీపీ పతకాలు పొందిన మరో 31మంది పోలీసులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏఆర్. దామోదర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

* రూ.1.54 కోట్ల రుణాలు అందజేసిన మంత్రి

ఈ కార్యక్రమంలో 1,342 డ్వాక్రా సంఘాలకు రూ.1.13 కోట్లు, స్త్రీనిధి కింద 5,111 మందికి రూ. 41.30 లక్షలను మంత్రి స్వామి అందజేశారు. డీఆర్‌డీఏ, మెప్మా ద్వారా వివిధ పథకాల కింద ఈ రుణాలను అందజేశారు.

* స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు...

స్వాతంత్ర్య సమరయోధుల వారసులను మంత్రి డాక్టర్ స్వామి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సత్కరించారు. టంగుటూరి ప్రకాశంపంతులు మునిమనవడు సంతోష్ కుమార్ గంగవరపు సుబ్బారావు, దాసరి నాగసులోచన, కరవది వెంకటేశ్వర్లు కుమార్తె కే సుబ్బలక్ష్మీలను సత్కరించారు. ఆర్మీలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ చేసిన వివిధ హోదాల్లో ఉద్యోగులను మంత్రి స్వామి సత్కరించారు.



చిన్నారుల నృత్యం



పోలీసుల గౌరవ వందనం

టీడీపీలో చేరిన మరో ఇద్దరు వైసీపీ కార్పొరేటర్లు

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 15 : వైసీపీకి చెందిన మరో ఇద్దరు కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పటికే 19మంది టీడీపీలో చేరగా, గురువారం చింతపల్లి గోపి, పసుపులేటి విజయలక్ష్మి భర్త శ్రీనివాసరావులు చేరారు. దీంతో వైసీపీ నుంచి వచ్చిన వారి సంఖ్య 21కు చేరగా, టీడీపీ కార్పొరేటర్లు ఆరుగురు, జనసేన ఒకటి ఉన్నారు. దీంతో టీడీపీ కూటమి కార్పొరేటర్ల సంఖ్య 28కాగా, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్‌లు ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఉండటంతో టీడీపీ బలం 31కు పెరిగింది.



ఎంపీ, ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్పొరేటర్లు గోపి, విజయలక్ష్మి భర్త శ్రీనివాసరావు

శీనారెడ్డి అవినీతి, అక్రమాల నిగ్గుతేల్చాలి

డీసీసీబీ మాజీ చైర్మన్ మోహన్ డిమాండ్
బీజేపీ రాష్ట్ర కార్యాలయ గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు
చర్యలు కోరుతూ కేంద్ర, రాష్ట్రమంత్రులకు పంపిన పురందేశ్వరి

ఒంగోలు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో డ్వామా పీడీగా కే శీనారెడ్డి పనిచేసిన కాలంలో పెద్దఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని పీడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఈదర మోహన్ ఆరోపించారు. ఉపాధి నిధులను నిబంధనలకు విరుద్ధంగా వ్యయం చేయడం, క్షేత్రస్థాయిలో వైసీపీ నేతలు, డ్వామా సిబ్బంది అంతా కుమ్మక్కయ్యారని తెలిపారు. తద్వారా శీనారెడ్డి భారీగా లబ్ధిపొందాడని, ఆయన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. గురువారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో కొత్తగా ప్రారంభించిన రాష్ట్రస్థాయి వినతుల స్వీకరణ కార్యక్రమంలో తొలిగా శీనారెడ్డిపై ఫిర్యాదును ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి అందజేశారు. శీనారెడ్డి 2019-24 మధ్య నాలుగున్నరేళ్ల డ్వామా పీడీగా పనిచేయగా ఆ కాలంలో దాదాపు రూ.350 కోట్లకుపైగా ఉపాధి నిధులు స్వాహా జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ మేరకు సోషల్ ఆడిట్ బృందాలు గుర్తించాయని తెలిపారు. జగనన్న కాలనీల్లో రూ.150 కోట్లతో పనులు చేసినట్లు చూపుతుండగా అందులోనూ భారీగా అవినీతి జరిగిందన్నారు. ఉద్యోగులు, సిబ్బంది నియామకాలలో భారీ వసూళ్లతో పాటు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు నిధులు డ్రా చేశాడని, శీనారెడ్డి అవినీతి, అక్రమాలపై విచారణ చేయించాలని కోరారు. ఆయా అంశాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, డిప్యూటీ సీఎం పవన్‌లకు ఆ వినతిపత్రాలను పురందేశ్వరి పంపినట్లు మోహన్ తెలిపారు.



పురందేశ్వరికి వినతిపత్రం ఇస్తున్న మోహన్

ఆకలి తీరే.. ఆనందఘడియలు

నేటి నుంచి తిరిగి తెరుచుకోనున్న 'అన్న క్యాంటీన్'లు
టీడీపీ కూటమి ఆధ్వర్యంలో పునఃప్రారంభం
ఉదయం అల్పాహారం, ఆ తర్వాత భోజనం
మొదటగా జిల్లాలో ఐదు ప్రాంతాల్లో అమలు

ఒంగోలు(కార్పొరేషన్), ఆగస్టు 15: రాష్ట్రంలో పేదల ఆకలి తీరే మంచి రోజులు మళ్లీ వచ్చేశాయి. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన అన్న క్యాంటీన్లు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కడుపుకొట్టింది.కక్షపూరితంగా మూసివేసింది. 2024 ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్‌లకు ప్రాధాన్యత ఇచ్చింది. అందులో భాగంగా తొలిదశలో 100 క్యాంటిన్లు మొదలు పెట్టనుండగా, ఆగస్టు 15న సీఎం చంద్రబాబు గుడివాడలో లాంఛనంగా ప్రారంభించారు. ఇప్పటికే జిల్లాలోని కనిగిరిలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో రెండేళ్ల నుంచి పేదలకు అన్నం పెడుతుండగా, రెండునెలలుగా ఒంగోలులో నాలుగు చోట్ల ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో ఉచితంగా భోజనం వడ్డిస్తున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారకంగా 100 క్యాంటిన్లు ప్రారంభిస్తుండగా, మొదటగా జిల్లాలో ఐదు ప్రాంతాల్లో నేటి నుంచి తిరిగి తెరుచుకోనున్నాయి. ఒంగోలు నగరంలో నాలుగు ప్రాంతాల్లో, చీమకుర్తిలో ఒక అన్న క్యాంటీన్‌లో నేటి నుంచి మూడుపూటలా పేదల ఆకలి తీరనుంది. క్యాంటీన్ నిర్వహణ, ఆహారం సరఫరా బాధ్యతను హరే కృష్ణ మూవ్‌మెంట్‌కు ప్రభుత్వం అప్పగించారు.

ఐదేళ్ళ తర్వాత 'అన్నక్యాంటీన్లతో ఆనందం'

గ్రామీణ ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం, అదేవిధంగా ఆసుపత్రులలో రోగుల పర్యవేక్షణ కోసం ఇక్కడే ఉండేవారికి, చాలీచాలని కూలీతో రోజంతా పనిచేసే కార్మికులకు ఈ పథకం వరంగా భావిస్తున్నారు. ప్రస్తుతం నగరంలోని పలు హోటళ్లలో రెండు ఇడ్లీ రూ.20 వరకు ఉండగా దోశ రూ.10 నుంచి 25 వరకు పూరీ, పొంగల్ ఇలా ఏది తినాలన్నా రూ.25కు తక్కువ ధరలో లభించే పరిస్థితి లేదు. మధ్యాహ్నం వేళ భోజనానికి కనీసం రూ.100 నుంచి రూ.120 వరకు చెల్లించాల్సిందే. కాదంటే మినీ మీల్స్‌తో సరిపెట్టుకుందామనుకునే వారు కనీసం రూ.60 చెల్లించినా కడుపు నిండే పరిస్థితి లేదు. ఏ రోజుకారోజు కూలీ చేసేవారికి టీ, టిఫిన్, భోజనంతో సాయంత్రం అయ్యేసరికి రూ.200పైనే ఖర్చవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. టీడీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్నక్యాంటీన్లు పునరుద్ధరించడంతో పేదల ఆకలి కష్టాలు తీర్చనుందని పలువురు వెల్లడిస్తున్నారు.



చీమకుర్తిలో అన్న క్యాంటీన్

జిల్లాలో ఐదు ప్రాంతాల్లో..

మొదటగా ఒంగోలులో నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నారు. పాత రిమ్స్ ఆసుపత్రి ఆవరణ, కర్నూలు రోడ్ పవర్ ఆఫీస్ ముందు, ఊరచెరువులోని కూరగాయల మార్కెట్‌లో, కొత్తపట్నం బస్టాండ్ వద్ద రైతుబజార్‌లో అవి అందుబాటులోకి వచ్చేశాయి. వీటిని ఎమ్మెల్యే జనార్దన్ ప్రారంభించనున్నారు. చీమకుర్తిలో తహసీల్దారు కార్యాలయం వెనుక మరొకటి ఏర్పాటు చేశారు.

రూ.5లకే టిఫిన్, భోజనం

2014 ఎన్నికల ముందు టీడీపీ అధినేత చంద్రబాబు పేదల ఆకలి కష్టాలను దగ్గరగా చూశారు. అధికారంలోకి రాగానే పేదవారికి అతి తక్కువ ధరకే భోజనం పెడతామని హామీ ఇచ్చారు. 2014 సెప్టెంబరులో అన్న క్యాంటీన్లకు శ్రీకారం పలికారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో పేదలు ఆకలితో పస్తులుండే రోజులుపోయాయి. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చి వాటిని తొలగించి, భవనాలను సచివాలయాలుగా, ప్రభుత్వ కార్యాలయాలుగా మార్చేసింది. 2024లో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ల భవనాల్లోనే తిరిగి ప్రారంభించనున్నారు. రూ.5కే 450 గ్రాముల అన్నం, పప్పు/సాంబార్, కూర, అవసరాన్ని బట్టి పెరుగు, ఊరగాయ పచ్చడి ఇవ్వనున్నారు. టిఫిన్‌గా రూ.5కు 3, రూ.5కు ఇడ్లీ/పూరి పెట్టనున్నారు.


మద్దిపాడులో జెండా వందనం చేస్తున్న టీడీపీ శ్రేణులు


ఒంగోలులో వేడుకలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు


బాపూజీ కాంప్లెక్స్‌లో గాంధీ విగ్రహానికి కమిటీ సభ్యుల నివాళి


మిలటరీ క్యాంటీన్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీ మాగుంట

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు
ఉత్సాహంగా జాతీయ జెండాల ఆవిష్కరణలు

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 15: జిల్లా కేంద్రమైన ఒంగోలులో స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పలు రాజకీయ పార్టీల కార్యాలయాలు, పలుసంస్థల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు పాల్గొని మహనీయుల సేవలను కొనియాడారు.

- జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయంలో జేసీ గోపాలకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే స్థానిక కలెక్టరేట్‌లో జేసీ గోపాలకృష్ణ జెండా ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించారు.

- వైసీపీ కార్యాలయం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఒడా చైర్‌పర్సన్ మీనాకుమారి, డీఎస్‌క్రాంతికుమార్, బొట్లా సుబ్బారావు, రాయపాటి అంకయ్య, జి.గోపాల్‌రెడ్డి, ఆళ్ళ రవీంద్రారెడ్డి, దాసరి కరుణాకర్, తోటపల్లి సోమశేఖర్, చావలి శివ, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- బీజేపీ జిల్లా కార్యాలయంలో ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి వైసీ.యోగయ్యయాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు డి.శివాజీ, బొద్దులూరి ఆంజనేయులు, మాకినేని అమరసింహ, రాయపాటి అజయ్, పి.తిరుమల, మధు, కె.రవి, నాయక్, టి.శ్రీరాములు, శాంతమ్మ పాల్గొన్నారు.

- ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సుబ్బారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

- రాజీవ్‌గాంధీ సాంకేతిక వైజ్ఞానిక విశ్వవిద్యాలయం రెండు బ్రాంచిల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రావ్‌అండ్ నాయుడు కళాశాలలో డైరెక్టర్ భాస్కర్‌పటేల్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

- ఆంధ్రకేసరి యూనివర్శిటీలో వైస్ చాన్స్‌లర్ జీవీఆర్.మూర్తి జాతీయ జెడాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బి.హరిబాబు, డి.వెంకటేశ్వరరెడ్డి, రాజమోహన్, సోమశేఖర్, హర్షప్రీతమ్‌దేవ్‌కుమార్ పాల్గొన్నారు.

- సూపర్‌బజారులో జిల్లా సహకార ఆడిట్ అధికారి పోలిశెట్టి రాజశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

- శ్రీసరస్వతి విద్యాసంస్థల్లో జాతీయపతాకాన్ని చైర్మన్ ఏవీ.రమణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్పోర్ట్స్ వీక్ నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ఎ.గణేష్‌రెడ్డి, ఎ.గంగా శంకరరెడ్డి, సీఈవో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

- శ్రీహర్షిణి విద్యాసంస్థల్లో చైర్మన్ గోరంట్ల రవికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డీన్ దాది అంజనేయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో

ఒంగోలు(కార్పొరేషన్): స్వాతంత్ర్య దినోత్సవం గురువారం ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనరు ఎం.జశ్వంత్‌రావు, కార్పొరేషన్ ఉద్యోగులు, టీడీపీ కూటమి కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి, పలువురు సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు.

టీడీపీ కార్యాలయంలో..

జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. స్థానిక భాగ్యనగర్‌లోని టీడీపీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ తన కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు.

హైదరీ క్లబ్‌లో..

నగరంలోని ఆఫీసర్స్ హైదరీ క్లబ్‌లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారీయా జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్లబ్‌లో ఆధునికరించిన కాన్ఫరెన్స్‌హాలు, అతిథి


టీడీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

రూములను, నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్‌ను కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు ఎస్.చంద్రమోహన్‌రెడ్డి, సెక్రటరీ గుండవరపు రాఘవ, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

ఒంగోలు(క్రైం): దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో త్యాగమూర్తులు అశువులు బాశారని ఎస్పీ దామోదర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా పోలీసులు కార్యాలయంలో ఆయన జాతీయపతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీలు కె.నాగేశ్వరరావు, శ్రీధర్‌రావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, సీఐలు రాఘవేంద్రరావు, బీమానాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో..

ఒంగోలు(విద్య): ఒంగోలులోని శ్రీప్రతిభ విద్యాసంస్థల్లో గురువారం స్వాతంత్ర్యదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆ విద్యా సంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 1500మంది విద్యార్థులు 756 అడుగుల పొడవైన జాతీయజెండాను ప్రదర్శించినందుకు మంత్రి స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియాలు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ సీతారామాంజనేయులు, సీఈవో జయప్రకాష్‌నారాయణ పాల్గొన్నారు.

- క్విస్ హైస్కూలులో జాతీతయజెండాను చైర్మన్ నిడమానూరి సూర్యకళ్యాణ చక్రవర్తి ఆవిష్కరించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ సెల్లారాజు, ప్రిన్సిపాల్ ఎన్.ఆంటోనిమేరీ తదితరులు పాల్గొన్నారు.

- రైజ్‌కృష్ణసాయి గ్రూపు ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో ఆ గ్రూపు కోశాధికారి శిద్దా భరత్ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు, గౌరవ చైర్మన్ ఇస్కాల రంగమన్నార్, ప్రిన్సిపాల్ కే వీ.సుబ్రహ్మణ్యం, జేవీ.రమేష్‌బాబు పాల్గొన్నారు.

- ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కళ్యాణి జెండాను ఆవిష్కరించారు. సీహెచ్.వెంకటేశ్వర్లు, యామిని అమ్మాజి పాల్గొన్నారు.

- గౌతమ్‌మోడల్ స్కూలులో ఆ విద్యా సంస్థల డైరెక్టర్ ఎం.కొండయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ పద్మజ, ప్రిన్సిపాల్ అలెక్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- స్థానిక లాయర్‌పేటలోని నారాయణ సీవో అండ్ ఒలంపియాడ్ స్కూలులో జాతీయజెండాను సయ్యద్ నాగూర్‌వలి, ఆర్‌ఎస్‌ఏటీ జీవన్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎ.పెద్దిరెడ్డి బహుమతులను అందజేశారు.

- నాల్గవ తరగతి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం భవన్‌లో జాతీయజెండాను అధ్యక్షుడు కోమటిగుంట వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

పలు సంస్థల ఆధ్వర్యంలో..

ఒంగోలు(కల్చరల్): స్థానిక శ్రీబాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తాతా వెంకట చెంచయ్య గుప్తా, కొప్పురావూరి సురేష్, కోశాధికారి బచ్చు సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో మిరియాల కృష్ణమూర్తి, చక్క రాధాకృష్ణమూర్తి, కూరపాటి ప్రకాష్, పల్లపోతు సురేష్, పోకూరి నవీన్‌కుమార్, గుర్రం రంగనాధ్ తదితరులు పాల్గొన్నారు.

- రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సంతపేట బ్లడ్ బ్యాంక్ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ పి.ప్రకాష్‌బాబు, వైస్‌చైర్మన్ సీవీ.రెడ్డి, కోశాధికారి రాఘవ, ప్రసన్నరాజు, మారెళ్ల సుబ్బారావు, ఎం.నరసింహారావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

- రాజాపానగల్‌రోడ్‌లోని ప్రకాశం జిల్లా పర్మనెంట్ ఫండ్ బ్యాంకు వద్ద చైర్మన్ పి.వెంకటేష్, బాలాజీ తిరుపతిరావు జాతీయ జెండాను ఎగురవేశారు.

- సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మండవ మురళీకృష్ణ జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో షేక్ రఫీ, షేక్ షహనాజ్, సర్దార్‌బాషా, మారెళ్ల సుబ్బారావు, మండవ సుబ్బారావు, పృధ్వీరాజ్, అజయ్ పాల్గొన్నారు.

- జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆవరణలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి జాతీయజెండాను ఎగురవేసి వందనం చేశారు. కార్యక్రమంలో ఉపగ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి, కె.సంపూరమ్మ, డి.సందీప్, జి.శాంసన్, టి.కృష్ణవేణి, ఎం.శివకుమారి, టి.గోవిందమ్మ, వై.మృదుల్‌కుమార్ పాల్గొన్నారు.

- కర్నూల్‌రోడ్‌లోని లాస్యగ్రాండ్ రెస్టారెంట్ సంస్థ మేనేజర్ రాజు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

- శ్రీఅభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దాలి మాధవరావు ఎస్‌కేఆర్ బధిరుల ఆశ్రమపాఠశాలలో విద్యార్థులకు జాతీయ జెండాలు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజిరెడ్డి పాల్గొన్నారు.

- లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఎలైట్ సిటిజన్స్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ రోడ్‌లోని సెంట్‌మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూలులో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించి జ్ఞాపికలు అందజేశారు. క్లబ్ అధ్యక్షులు ఈదర వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్, తాతా అశోక్‌కుమార్, పోకూరి నవీన్, బొమ్మిశెట్టి లక్ష్మణస్వామి, కె.శ్రీనివాస్ సతీష్ పాల్గొన్నారు. స్కూల్ కరస్పాండెంట్ నోబుల్ చరియన్‌ను వారు ఘనంగా సత్కరించారు.

- త్రోవగుంటలోని ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ కమిషనర్ నాగుల్‌మీరా, అసోసియేషన్ అధ్యక్షులు ఆదాం షరీఫ్, సెక్రటరీ ఈఎస్.సత్యం, వైస్‌ప్రెసిడెంట్ నవాబ్‌జానీ, జాయింట్ సెక్రటరీ భీముడు, భీమన సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల ఆధ్వర్యంలో..

ఒంగోలు(రూరల్): స్థానిక మిలటరీ క్యాంటీన్ ఆవరణలో గురువారం స్వాతంత్ర్యదినోత్సవాన్ని మాజీ సైనికులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాజీ సైనికులకు వైద్యశాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సైనికులు నెప్పల నాగేశ్వరరావు, శ్రీరామమూర్తి, క్యాంటీన్ మేనేజర్ వెంకటరావు, ఆలపాటి వెంకటేశ్వర్లు, తాళ్లూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మద్దిపాడు మండలంలో..

మద్దిపాడు: మండలంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. మారెళ్లగుంటపాలెం ఆసరా కేంద్రంలో పిందింటి వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంజీ.సుందరరావు, ఎంసీ వెంకటేశ్వర్లు, నారాజర్ల శ్రీను, పావులూరు అంజయ్య పాల్గొన్నారు. దొడ్డవరంలో కల్లూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. అంకమ్మ తల్లి కోలాట భజన బృందం పూర్ణిమ అమరేశ్వరి నేతృత్వంలో జాలాది నవ్యశ్రీ చుంచు శ్రావణిల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. కె.కోటేశ్వరరావుపంతులు, కల్లూరి పద్మలను సత్కరించి అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పెన్నులు బహూకరించారు. మద్దిపాడులోని టీడీపీ కార్యాలయంలో మండలాధ్యక్షుడు జయంత్‌బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. జనసేన పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నున్నా బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కడియాల యానాదయయ ప్రభుత్వ హైస్కూలులో పిన్నింటి శ్రీరాములు జ్ఞాపకార్థం కుటుంబీకులు కిషోర్, కళ్యాణిలు పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి రూ.10 వేల ప్రోత్సాహక బహుమతిని ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ షేక్ అబ్దుల్‌సమ్మద్, వైస్ చైర్మన్ స్వరూపరాణి చేతులమీదుగా అందజేశారు. అటు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అరుణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇక తహసీల్దార్ సృజనకుమార్, ఎవ్ మహేష్, వైద్యులు ఆనంద్‌మోహన్, శ్రవణ్‌కుమార్ తమ కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. వెల్లంపల్లిలో సర్పంచ్ అనిల్‌కుమార్ యాదవ్ జెండా ఆవిష్కరించారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు: స్వాతంత్ర దినోత్సవం వాడవాడలా గురువారం నిర్వహించారు. స్థానికి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ జాతీయ జెండాను ఎగురవేశారు. వినోదరాయునిపాలెంలో సర్పంచ్ అశోక్ ప్రభుత్వ పాఠశాలలకు రూ.20 వేల విలువ గల టెంట్‌ను అందజేశారు. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంఈవో రమణయ్య తమ కార్యాలయం వద్ద జాతీయజెండాను ఎగురవేశారు.

కొత్తపట్నంలో..

కొత్తపట్నం(ఒంగోలునగరం): స్వాతంత్ర్య దినోత్సవాన్ని కొత్తపట్నం మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండాలను పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎగురవేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు మిఠాయిలు పంచారు. అలాగే కొత్తపట్నంలో తహసీల్దార్ మధుసూదనరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు.


జిల్లా కోర్టులో జెండాను ఆవిష్కరిస్తున్న న్యాయాధికారి భారతి


నాగులుప్పలపాడులో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ అంజమ్మ, విద్యార్థులు


ఒంగోలు ఆర్డీవో కార్యాలయంలో..


కార్పొరేషన్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల, ఎంపీ మాగుంట

368 మందికి ప్రశంసాపత్రాలు

● అందజేసిన మంత్రి స్వామి

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 15 : జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, వివిధ సంస్థల ప్రతినిధులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలంజనేయస్వామి ప్రశంసాపత్రాలను అందజేశారు. స్థానిక పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్, జేసీ గోపాలకృష్ణ, పలు శాఖల అధికారులతో కలిసి మంత్రి వివిధ శాఖల్లో పనిచేస్తున్న 368 మంది ఉద్యోగులు, సిబ్బంది, వివిధ సంస్థల ప్రతినిధులకు మంత్రి స్వామి ప్రశంసాపత్రాలను అందజేశారు. జిల్లా అధికారుల విభాగంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, కనిగిరి ఆర్డీవో జాన్‌ఇర్విన్ పాలపర్తి, డీఆర్‌డీఏ పీడీ వసుంధర, పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ బేబీరాణి, డీఎస్‌వో ఉదయభాస్కర్, జిల్లా మేనేజర్ ఎం.వెంకటసత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ షేక్ మర్దన్‌అలీ, దివ్యాంగులశాఖ ఏడీ జి.అర్చన, డీఆర్వో విశ్వేశ్వరరావు, ఉద్యానశాఖ అధికారి వైఎంఎస్‌వీఎస్.గోపీచంద్, ప్రాజెక్టుల ఎస్‌ఈ అబుతలీమ్, ఐసీడీఎస్ పీడీ మాధురి, ఫారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసర్ ఎంవీఎస్.లోకేశ్వరరావు, మత్స్యశాఖ డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా మైన్స్ అధికారి బి.జగన్నాథరావు, జిల్లా ఎకనామిక్స్ స్టాటిటిక్స్ అధికారి డి.వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి టి.ఉషారాణి, సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఎన్.లక్ష్మానాయక్, పశుసంవర్ధకశాఖ డీడీ బి.రవి, మెప్మా పీడీ రవికుమార్ మంత్రి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. రెవెన్యూశాఖలో 46మంది, ఐసీడీఎస్‌లో 14, వైద్యఆరోగ్యశాఖలో 14, పోలీస్‌శాఖలో 27, సోషల్ వెల్ఫేర్‌లో 20, సర్వేఅండ్ ల్యాండ్ రికార్డులో 11, జడ్పీలో 11 మంది ఉద్యోగులు, సిబ్బంది ప్రశంసాపత్రాలను అందుకున్నారు. శాఖల వారీగా రెండు నుంచి ఏడుగురువారం వరకు విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బంది మంత్రి చేతులమీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు.



మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా, డీఆర్వో విశ్వేశ్వరరావు


జాన్‌ఇర్విన్ పాలపర్తి


వసుంధర


బేబీరాణి


ఉదయభాస్కర్


వెంకటసత్యనారాయణ


మర్దన్‌అలీ


జి.అర్చన


గోపీచంద్


అబుతలీమ్


మాధురి


లోకేశ్వరరావు


చంద్రశేఖర్‌రెడ్డి


డి.వెంకటేశ్వర్లు


టి.ఉషారాణి


ఎన్.లక్ష్మానాయక్


బి.రవి


టి.రవికుమార్


జశ్వంత్‌రావు


కళాకారుల నృత్యాలు


జాతీయ జెండాతో చిన్నారుల సందడి



దేశభక్తి గీతాలకు నృత్య ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఒంగోలులోని పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు దేశ ఔన్నత్యాన్ని ప్రతిబింబించాయి. నారాయణ హైస్కూలు విద్యార్థులు రాజధాని అమరావతి గొప్పతనాన్ని కీర్తిస్తూ నృత్యం చేశారు. అన్నవరప్పాడు సూర్య ఉన్నత పాఠశాల విద్యార్థులు సైనిక ఓ సైనిక అంటూ చేసిన నృత్యం ఆకట్టుకుంది. బండ్లమిట్ట హైస్కూలు విద్యార్థులు ఎలుగెత్తి పాడర వందేమాతరం అంటూ ప్రదర్శించగా, డ్రీమ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏ జెండా, ఏజెండా అంటూ నృత్యం చేశారు. గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూలు విద్యార్థులు వందేమాతరం పాటకు నృత్యం చేయగా గౌతం మోడల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మా తుజే సలాం అంటూ, శ్రీచైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు పాడుదామా స్వేచ్ఛాగీతానికి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ నృత్య ప్రదర్శనలో డ్రీమ్స్ విద్యార్థులు ప్రథమ స్థానంలో, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు, గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూలు ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు.

ఆకట్టుకున్న శకటాలు : ప్రభుత్వశాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు శాఖలు ఏ ర్పాటు చేసిన శకటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వ్యవసాయశాఖ శకటం ప్రథమస్థానంలో నిలువగా, పాఠశాల విద్యసమగ్ర శిక్ష శకటం ద్వితీయ స్థానంలో, పంచాయతీరాజ్ శకటం తృతీయ స్థానంలో నిలిచింది.





స్టాల్స్‌ను సందర్శించిన మంత్రి స్వామి

వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా మంత్రి స్వామి ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా , ఎస్పీ దామోదర్, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి సందర్శించారు. స్టాల్స్ విభాగంలో మహిళా శిశు సంక్షేమశాఖ ప్రథమ స్థానం, అటవీశాఖ స్టాల్ ద్వితీయ, రెడ్‌క్రాస్ సంస్థ తృతీయ స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన స్టాల్స్, శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు మంత్రి స్వామి ప్రశంసాపత్రాలను అందజేశారు.


రంగవల్లును పరిశీలిస్తున్న కలెక్టర్ అన్సారియా, ఎస్పీ దామోదర్, ఎమ్మెల్యే దామచర్ల, ఎంపీ మాగుంట

పాముల ప్రదర్శన

స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాముల ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. పర్యావరణ సమతుల్యానికి దోహదపడే విధంగా పాములు పనిచేస్తాయని అటవీశాఖ అధికారులు తెలిపారు. స్టాల్స్‌ను సందర్శించిన మంత్రి స్వామి, ఎమ్మెల్యే దామచర్ల, ఎంపీ మాగుంట ఆ పాములను కొద్దిసేపు సరదాగా పట్టుకొని ఆడించారు. వేడుకలను తిలకించేందుకు వచ్చిన ప్రజానీకం, విద్యార్థులు ఆ పాములను ఆసక్తిగా తిలకించారు.


సరదాగా పామును పట్టుకున్న ఎమ్మెల్యే దామచర్ల, ఎంపీ మాగుంట


ప్రథమ బహుమతి అందుకుంటున్న 'డ్రీమ్స్' విద్యార్థులు


ద్వితీయ బహుమతి అందుకున్న ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థినులు


తృతీయ బహుమతి సాధించిన గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూలు విద్యార్థులు



కేక్ కట్ చేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ళ మనోజ్ కుమార్

పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ సాధన

● టీడీపీ మండలాధ్యక్షుడు మనోజ్‌కుమార్

నాగులుప్పలపాడు, ఆగస్టు 15: మందకృష్ణ పోరాట పటిమ ద్వారానే ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందరికి అందనున్నాయని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్ పేర్కొన్నారు. ఎస్సీలను వర్గీకరించే అధికారాన్ని రాష్ట్రాలకు కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో గురువారం చవటపాలెంలో ఎమ్మార్పీఎస్, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బాణసంచా కాలుస్తూ ఆనందోత్సాహాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మనోజ్‌కుమార్ మాట్లాడుతూ 2004లో నాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించడం ద్వారా మాదిగ, మాదిగ ఉప కులాల వారందరికీ విద్యా, ఉద్యోగ అవకాశాలు మెండుగా లభించాయన్నారు. అయితే కొందరు సుప్రీంకోర్టుకు వెళ్ళడంతో అప్పట్లో ఆ ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. తిరిగి 2024 లో ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణకు సానుకూలంగా తీర్పు ఇవ్వటం సంతోషకరమన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో మాదిగలకు వర్గీకరణ ఫలాలు అందుకుంటారని వివరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అల్పాహారం, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు దొడ్డా సీతయ్య, ఎస్సీ విభాగం నాయకులు దాసరి ప్రదీప్, కవిల ఏసుదాసు, కవిల వినోద్, కొమ్ము ప్రసాద్, కొమ్ము రాంబాబు, కొమ్ము ఆదాము, కవిల అశోక్, కవిల రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

పోరాట వీరుల జీవితం ఆదర్శం కావాలి

టంగుటూరు, ఆగస్టు 15 : భారత స్వాతంత్ర పోరాట వీరుల జీవితం విద్యార్థి లోకానికి ఆదర్శం కావాలని బీజేపీ మండల అధ్యక్షుడు బెల్లం కోటేశ్వరరావు చెప్పారు. టంగుటూరులోని శరత్ శాతవాహన విద్యాసంస్థలో జరిగిన వేడుకల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రావూరి కల్పన పాల్గొన్నారు.

నర్రావారిపాలెంలో ఉచిత పశువైద్య శిబిరం

సింగరాయకొండ, ఆగస్టు 15 : మండలంలోని సోమరాజు పల్లి పంచాయతీ పరిధిలోని నర్రావారిపాలెంలో గురువారం పశు గణాభివృద్ధిసంస్థ, పశుసంవర్థక శాఖల ఆధ్వర్యంలో ఉచిత పశుగర్భకోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. కొండపి పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఈ శిబిరాల ద్వారా పశువుల్లో గర్భకోశ వ్యాధులను ముందుగానే గుర్తించి వాటికి చికిత్స సకాలంలో అందించవచ్చున్నారు. అనంతం స్థానిక పశువైద్యులు హజరత్తయ్య పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పాకల, పొన్నలూరు పశువైద్యులు చంద్రశేఖర్, పి. కోటేశ్వర రావు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

అద్దంకి, ఆగస్టు 15 : కారు, బైకు ఎదురెదురు ఢీకొని ఇద్దరికి గాయాల య్యాయి. స్థానికుల కథనం మేరకు తాళ్లూరుకు చెందిన మణికంఠ గురువారం ఉదయం అద్దంకి నుంచి మరో ఇద్దరు స్నేహితులతో కలిసి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద దర్శి వైపు నుచి వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మణికంఠ తో పాటు మరో యువకుడుకి గాయాలయ్యాయి.

ఇంకెన్నాళ్లీ తాగునీటి కష్టాలు

● పైపులైను రిపేరుకు వారం రోజులా..?
● పది కాలనీలకు నిలిచిన నీటి సరఫరా
● మారని కార్పొరేషన్ అధికారుల తీరు

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 15 : ఒంగోలు నగరంలో తాగునీటి కష్టాలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. కార్పొరేషన్ అధికారులు తీరుతో సమస్యలు పరిష్కారం కావడం లేదు. వివరాల్లోకెళితే.. స్థానిక మామిడిపాలెంలోని ఒకటవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నుంచి రిమ్స్‌కు తాగునీటి సరఫరాకు పైపులైను పనులు చేపట్టారు. అందులో భాగంగా ఎక్స్‌కవేటర్‌తో కాలువ తీసే క్రమంలో గతంలో ఉన్నటువంటి ప్రధాన పైపులైను పగిలిపోయింది. దీంతో జాయింట్ వేసి సమస్యను పరిష్కరించాల్సి ఉంది. అయితే కార్పొరేషన్‌లో కనీసం జాయింట్‌లు కూడా లేవు. ఏటా నగరంలో తాగునీటి నిర్వహణ, లీకులు మరమ్మతులు, ఇతరత్రా పనులకు రూ. 50 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. అయితే కనీసం ఒక పైపు జాయింట్ లేకపోవడం చూస్తుంటే కేటాయించిన నిధులు ఏమవుతున్నాయనే అనుమానాలు వస్తున్నాయి. ఇక్కడ పైపులైను పగిలిపోవడం వలన సుమారు పది కాలనీలకు వారం రోజుల నుంచి నీటి సరఫరా నిలిచిపోయింది. వాస్తవానికి ఆయా ప్రాంతాలకు బుధవారం నీరు విడుదల కావాల్సి ఉండగా, పైపు జాయింట్ లేకపోవడంతో మరో వారం వరకు నీరు ఇచ్చే పరిస్థితి లేదు. దీని కారణంగా కొత్త డొంక, సుబ్బయ్య కాలనీ, మిలటరీ కాలనీ, శివప్రసాద్‌కాలనీ, విలేకరి కాలనీ, వడ్డివాని కుంట, హరిహర నగర్, శివాజీనగర్, గాంధీనగర్, దామచర్ల నగర్, పీర్లమాన్యం కాలనీలకు నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆ కాలనీలోని ప్రజలు తాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. అధికారులను అడిగితే శనివారం వరకు వచ్చే పరిస్థితి లేదని చెప్పడంతో ఏమి చేయాలో పాలుపోవడం లేదని ఆయా కాలనీల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



ఎస్ఎస్ ట్యాంకు-1 వద్ద పగిలిన పైపులైను

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

పలు చోట్ల విద్యార్థులకు సేవా, ప్రోత్సాహక కార్యక్రమాలు



ఒంగోలులో మంత్రి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎంపీడీవో జలజాక్షి

కొండపి, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం కొండపిలో విద్యార్థులు 150 అడుగుల పొడవైన జాతీయ జెండాతో ప్రదర్శన చేశారు. జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను ఎంపీపీ కొండశింగు స్వప్నకుమారి, పంచాయతీరాజ్ కొండపి సబ్ డివిజన్ కార్యాలయం ఆవరణలో డీఈఈ రవికుమార్, ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో సీడీపీవో మాధవీలత, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఇన్‌చార్జి తహసీల్దార్ నాగరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై కృష్ణబాజీబాబు, పొగాకు వేలం కేంద్రం ఆవరణలో పొగాకు బోర్డు సభ్యుడు బొడ్డపాటి బ్రహ్మయ్య జాతీయ జెండాలను ఎగురవేశారు.

పొన్నలూరులో... పొన్నలూరుమండల కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ పుల్లారావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ రాజేంద్రబాబు జాతీయ జెండాను ఎగురవేశారు.

జరుగుమల్లిలో... జరుగుమల్లిలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఇన్‌చార్జి తహసీల్దార్ అరుణ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని పచ్చవ గ్రామానికి చెందిన శ్రీ మాల్యాద్రి తాని కొండ మెమోరియల్ ట్రస్టు ఎన్ఆర్ఐ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ చైర్మన్ బెజవాడ శ్రీనివాసరావు, కోశాధికారి తాని కొండ కోటేశ్వరమ్మ విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించినందుకు ఎంపీడీవో జలజాక్షికి రాష్ట్ర మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ప్రశంసాపత్రం అందజేశారు.



ప్రోత్సాహక నగదు అందుకుంటున్న విద్యార్థులు

మర్రిపూడిలో...

మర్రిపూడి : మర్రిపూడిలోని ఏఏవాడలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో రంగయ్య సందేశాన్ని అందించారు. ఈసందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, వాటర్‌బాటిల్స్ దాతలు గొంటు హనుమారెడ్డి, గురజాల రామయ్య అందజేశారు.

విద్యార్థులకు రూ. 1.50 లక్షల ప్రోత్సాహం అందజేత

కొండపి, ఆగస్టు 15 : మండలంలోని వెన్నూరు జడ్పీస్కూల్‌లో ఎస్ఎంసీ చైర్మన్ కొండ్రు మాలకొండయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన అంజలి గ్రానైట్స్ యాజమాన్యం పదవ తరగతిలో వరుసగా మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు ఇంటర్ రెండు సంవత్సరాలు చదువుకునేందుకు నగదు సాయం అందించారు. ప్రథమ స్థానంలో వచ్చిన విద్యార్థికి ఏడాదికి రూ.30 వేల చొప్పున అరవై వేలు, ద్వితీయస్థానంలో వచ్చిన విద్యార్థికి ఏడాదికి రూ.25 వేల చొప్పున 50 వేలు, మూడవ స్థానంలో వచ్చిన విద్యార్థికి ఏడాదికి రూ.20 వేల చొప్పున 40 వేలు ఆయన తరఫున మహేష్ మొత్తం 1,50,000 రూపాయలు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొర్రెపాటి సంధ్యారాణి, హెచ్ఎం భారతి పాల్గొన్నారు.

స్కూల్ అభివృద్ధికి సాయం

పొన్నలూరు(కొండపి), ఆగస్టు 15 :మండలంలోని విప్పగుంట హైస్కూల్‌లో ఎస్ఎంసీ చైర్మన్ మనోజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. గ్రామానికి చెందిన దాత కొంకా రాజేంద్రప్రసాద్ గడచిన ఏడాది మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా 56 వేల రూపాయలు అందజేశారు. స్కూల్‌లో కుకింగ్ షెడ్ మరమ్మతులు, పునర్నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. తన తండ్రి పూర్వపు ఉపాధ్యాయుడు కొంకా శ్రీనివాసరావు జ్ఞాపకార్థం భోజనాలు ఏర్పాటు చేశారు. హెచ్ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

టంగుటూరులో వేడుకగా కార్యక్రమాలు



తూర్పునాయుడుపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల్లో జండా వందనం చేస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య. విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న దామచర్ల సత్య

టంగుటూరు, ఆగస్టు 15 : టంగుటూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద టీడీపీ నాయకుడు బెల్లం జయంత్‌బాబు జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ కార్యాలయ డీటీ శ్రీనాథ్ పాల్గొన్నారు. టంగుటూరు పోతుల చెంచయ్య మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యాదాత చిడిపోతు వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు. విద్యాదాత వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపాల్ చక్రపాణి పాల్గొన్నారు. ప్రభుత్వ వైద్యశాల వద్ద వైద్యాధికారి ప్రసాద్‌బాబు జెండా ఆవిష్కరించారు. టుబాకో బోర్డు వద్ద సూపరింటెండెంట్ ఏ శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సూర్యారావు, పంచాయతీ కార్యాలయం, గ్రంథాలయం వద్ద సర్పంచ్ మద్దిరాల మమత జాతీయ జెండాలు ఆవిష్కరించారు. తూర్పునాయుడు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. టంగుటూరు సర్పంచ్ మమత పాల్గొన్నారు. మర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎంసీ వైస్ చైర్మన్ అంగకుర్తి సాల్మన్ బహుమతి ప్రదానం చేయగా కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ నారాయణమ్మ, ప్రధానోపాధ్యాయుడు నరసరాజు పాల్గొన్నారు. ఎం నిడమలూరు జడ్పీ ఉన్నత పాఠశాల్లో జరిగిన వేడుకల్లో ఎస్ఎంసీ చైర్మన్ పిడుగురాళ్ల సురేష్‌బాబు పాల్గొని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఎం నిడమలూరు ప్రాథమిక పాఠశాలలో జరిగిన వేడుకల్లో గ్రామ టీడీపీ అధ్యక్షుడు కాకుమాని శ్రీకాంత్ జెండా ఆవిష్కరించారు. అలాగే గ్రామ సచివాలయంలో జరిగిన వేడుకలో సర్పంచ్ వెంకటశేషమ్మ పాల్గొని జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీకాంత్ పాల్గొన్నారు.



జాతీయ జెండాలతో నృత్య ప్రదర్శన చేస్తున్న శ్రీరామ్‌నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

సింగరాయకొండలో...

సింగరాయకొండ, ఆగస్టు 15 : సింగరాయకొండ ఎంపీడీవో, తహసీల్దార్, పోలీసుస్టేషన్, పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ సచివాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ఎదుట అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

పోలీసులకు పతకాల ప్రదానం

ఒంగోలు(క్రైం), ఆగస్టు 15: స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని గురువారం స్థానిక పేరేడ్ మైదానంలో జిల్లాలో పనిచేసిన పోలీసులకు పలు పతకాలను మంత్రి స్వామి అందజేశారు. 2021లో డీజీ కమాండేషన్ డెస్క్‌లో అప్పట్లో డీఎస్పీగా పనిచేసిన బి.మరియదాసు, మరో 23 మంది కానిస్టేబుళ్ళు, హెడ్ కానిస్టేబుళ్ళు, ఏఎస్సైలు ఈ పతకాలను అందుకున్నారు. 2024లో పోలీసు ఉత్తమ సేవ పతకానికి ఎంపికైన ఏఎస్సై బి.సత్యశ్రీనివాస్, ఏఆర్ హెడ్ కానిస్టే బుల్ షేక్.మహబుబ్‌జానీ, ఏఎస్సై కె.శ్రీనివాసరావు, ఏఆర్ఎస్సైలు ఎన్.రాఘవరావు, సీహెచ్.నాగేశ్వరరావు, ఏఎస్సై బి.వెంకటేశ్వర్లు మంత్రి చేతులు మీదుగా పురస్కారాలను అందుకున్నారు.అదే విధంగా ఈ ఏడాది ప్రభుత్వం తరుపున ఇచ్చిన పుర స్కారాలు అందుకున్న 60 మంది పోలీసు అధికా రులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. అలాగే పొదిలి సీఐ మల్లికార్జున్ ప్రశంసాపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్ పాల్గొన్నారు.

23 మద్యం బాటిళ్లు స్వాధీనం

అద్దంకి, ఆగస్టు 15 : అద్దంకి పట్టణంలో బెల్ట్‌షాపులలో మద్యం అమ్మకాలు చేస్తుండగా ఇద్దరి వద్ద నుండి 23 మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఎస్సై సైమన్ తెలిపారు. స్వాతం త్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం డ్రై డే అయినప్పటికి బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు చేస్తుండగా సెబ్ అధికారులు దాడులు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని ఇందిరానగర్ లో బత్తుల రమేష్‌బాబు వద్ద 15 మద్యం బాటిళ్ళు, నంబూరిపాలెం లో షేక్ అన్వర్‌బాషా వద్ద 8 మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకొని, ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు సెబ్ ఎస్సై సైమన్ తెలిపారు.

మద్యం స్వాధీనం

కురిచేడు, ఆగస్టు 15: కురిచేడులో స్వాతంత్ర్య దినోత్సవం రోజున అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరిని ఎస్ఐ శ్రీకాంత్ అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 40 క్వార్టర్ బాటిళ్ళు, 51 బీరు బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.



కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఎట్‌హోంకు హాజరైన నేతలు , అధికారులు

ప్రజాప్రతినిధులకు కలెక్టర్ 'ఎట్ హోమ్'

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం కలెక్టర్ అమీమ్ అన్సారియా ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమశాఖ మంత్రి స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బీఎన్.విజయకుమార్, కందుల నారాయణరెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, మేయర్ గంగాడ సుజాత, కలెక్టర్ భర్త మార్క్‌ఫెడ్ ఎండీ మునజీర్‌జిలానీ, ఎస్పీ దామోదర్, జేసీ గోపాలకృష్ణ, ఏఎస్పీలు నాగేశ్వరరావు, అశోక్‌బాబు, శ్రీధర్‌బాబు, డీఆర్వో విశ్వేశ్వరరావు, పలుశాఖల అధికారులు విచ్చేశారు. అతిథులును కలెక్టర్ మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. కాగా అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కాగా ఎంపీ మాగుంట పాటలు పాడి అధికారులను, ప్రజాప్రతినిధులను ఉత్సాహపరిచారు.



బాషా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, టీడీపీ నేతలు

ఘనంగా లాల్‌జాన్‌బాషా వర్ధంతి

ఒంగోలు(కార్పొరేషన్), ఆగస్టు 15: టీడీపీ సీనియర్ నాయకుడు లాల్‌జాన్‌బాషా వర్థంతిని ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్‌బాషా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు కొరారి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జి షేక్ కపిల్‌బాషా, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మార్కాపురంలో జెండా ఎగురవేస్తున్న నారాయణరెడ్డి, కంభంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎస్సై రాజేష్, బియ్యం పంపిణీ చేస్తున్న సర్పంచ్ హారిక, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

మువ్వన్నెల రెపరెపలు

- వాడవాడలా త్రివర్ణ పతాక ఆవిష్కరణలు
- హాజరైన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు
- పలుచోట సేవా కార్యక్రమాలు

మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 15: దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, కంభం బస్టాండ్, తర్లుపాడు రోడ్డులోని మాజీ సైనికులు ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద గురువారం జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులంతా ఒక లక్ష్యం ఏర్పరుచుకోవాలని, దాని సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. బాలికలు ప్రదర్శించిన నృత్యాలు తిలకించారు. కార్యక్రమంలో టీడీపీ పోల్‌ఎ మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి, జనసేన నియోజవర్గ ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ నాయకులు కృష్ణారావు, బొంతల కృష్ణ, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు. స్థానిక సాయిబాలాజీ ఉన్నత పాఠశాలలో డైరెక్టర్ ప్రకాశ్‌రావు, ప్రిన్సిపాల్ సయ్యద్ మస్తాన్‌వలిల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు 150 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. స్థానిక గొర్లగడ్డలోని పీర్లచావిడి వద్ద మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ముస్లిం మతపెద్దలు జాతీయ జెండా ఎగురవేశారు. వాసవీ విద్యానికేతన్‌లో ఉప్పాల రంగయ్య, కమలా పాఠశాలలో చైర్మన్ పవన్‌కుమార్, సీఎంఆర్ పాఠశాలలో ప్రిన్సిపాల్, డైరెక్టర్ గొట్టం మల్లికార్జునరెడ్డి, జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. భాష్యం పాఠశాలలో, గాంధీ పార్కులు స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు నిర్వహించారు.



జెండా ఆవిష్కరిస్తున్న సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా

కంభం : కంభం, అర్థవీడు మండలాల్లోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల్లో, అన్ని కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో ఎన్‌సీసీ విద్యార్థులు పేరేడ్, విద్యార్థుల నృత్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎంపీడీవో మస్తాన్‌వలి దర్గా గ్రామంలో ఉపాధిహామీ కూలీలతో కలిసి ఫారంపాండ్‌ను సందర్శించి జాతీయ జెండాను ఎగురవేశారు. కంభం ఎస్సై రాజేష్ సిబ్బందితో కలిసి పోలీసుస్టేషన్ ఆవరణలో జెండాను ఎగురవేశారు. మాజీ సైనికుల కార్యాలయ ఆవరణలో బేస్తవారపేట ఎస్సై నరసింహారావు మాజీ సైనికులను, వీరమహిళలను సత్కరించారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 200 అడుగుల త్రివర్ణ పతాకాన్ని ఏర్పాటు చేసి అధ్యక్షులు బైసాని రామ కృష్ణ జెండాను ఎగురవేశారు. ఎల్‌కోట జడ్పీ హైస్కూలు లో 10వ తరగతి విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో అధ్యక్షులు పాండు ఎగురవేశారు.

గిద్దలూరు : రాచర్లలోని గురుకుల పాఠశాలలో బీజేపీ నాయకులు డాక్టర్ ఆకుల నగేష్ విద్యార్థులకు జాతీయ జెండాలు అందించి స్వీట్లు పంచిపెట్టారు. ఉపాధ్యాయులు, ఎన్‌డీఏ నాయకులు పాల్గొన్నారు.

పొదిలి : మండలంలోని సచివాలయాల పరిధిలో ఆయా గ్రామాల సర్పంచులు జెండాలను ఆవిష్కరించారు. ఈగలపాడు, కుంచేపల్లి, తలమళ్ల, కొండాయపాలెం, ఉప్పలపాడు, పట్టణంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, జడ్పీహెచ్‌ఎస్, అదే విధంగా జూనియర్ సివిల్ జడ్జి, మండలపరిషత్, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, పశువైద్యశాల, తదితర కార్యాలయాల్లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం జడ్జి ప్రత్యూష మాట్లాడుతూ దేశసౌభాగ్యం కోసం, జాతిగౌరవం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దుష్ట, సంఘ విద్రోహ శక్తులను నిర్మూలించుటకు ప్రతి పౌరుడు సిద్ధం కావాలన్నారు.

పెద్దదోర్నాల : దోర్నాలలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు సాలమ్మ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గుమ్మా పద్మజ, పంచాయతీ కార్యాలయంలో, గ్రంథాలయం వద్ద సర్పంచి చిత్తూరి హారికప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎంసీ చైర్మన్ ఖాదర్‌వలీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సావిత్రి, కస్తూర్బాలో ప్రిన్సిపాల్ ఎల్ అనూష, పోలీసుస్టేషనులో ఎస్సై అంకమరావు, అటవీ శాఖ కార్యాలయంలో రేంజి అధికారి విశ్వేశ్వరరావు, ఏవో కార్యాలయం వద్ద వ్యవసాయాధికారి జవహర్ లాల్ నాయక్, బీఎం డిగ్రీ, వసంత జూనియర్ కళాశాలలో చైర్మన్ బట్టు రమణారెడ్డి, ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, బ్యాంకుల వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో సర్పంచి హారిక పంచాయతీ కార్మికులకు బియ్యం పంపిణీ చేశారు.

పెద్దారవీడు : స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు గురువారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ఇంజనీరింగ్, అగ్రికల్చరల్ కళాశాలలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో ఘనంగా నిర్వహించారు. కిట్స్ కళాశాలలో సెక్రటరీ అండ్ కరస్పాడెంటటెంట్ అన్నా కృష్ణచైతన్య, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శైలేంద్ర కుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య, ఎంపీడీవో రాజ్‌కుమార్, మండలవిద్యా వనరుల కేంద్రం వద్ద ఎంఈవోలు శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో బుజ్జిబాయ్, పశుసంవర్థక కార్యాలయం వద్ద డాక్టర్ బాలూనాయక్, ఎస్.ఎస్.అగ్రికల్చర్ కళాశాలలో కరస్పాండెంటెంట్ నాదెళ్ల చంద్రమౌళిలు జాతీయజెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యాలయాల సిబ్బంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం : స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో టీడీపీ ఇన్‌చార్జ్ ఎరిక్షన్‌బాబు పాల్గొని సభలో మాట్లాడారు. ఎందరో త్యాగధనుల ఫలితమే నేటి స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు అని అన్నారు. వారి స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. వైసీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ డి.కిరణ్‌గౌడ్, తహసీల్దారు కార్యాలయం వద్ద డీటీ.భాస్కర్, పోలీసుస్టేషన్ ఆవరణలో సీఐ రాములునాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ఎస్‌ఎంసీ చైర్మన్ పి.రసూల్‌ఖాన్, జడ్పీపాఠశాల వద్ద షేక్ ఖలీల్, ప్రభుత్వ వైద్యశాల వద్ద డాక్టరు యాదిద్య, డిగ్రీకళాశాల వద్ద ప్రిన్సిపాల్ గుత్తా శ్రీధర్‌నాయుడు, వై.పాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి ఆర్ అరుణాబాయ్, మండలంలోని పంచాయతీ కార్యాలయాలు, సచివాలయాలు వద్ద సర్పంచులు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.

పుల్లలచెరువు : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నయీంఅహ్మద్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం వెంకటయ్య పశువైద్యశాలలో డాక్టరు నాగులమీరా, పుల్లలచెరువు జేడ్పీ పాఠశాలలో ఎస్‌ఎంసీ చైర్మన్ కిట్టయ్య ఎంఎన్‌డీకే పాఠశాలలో ప్రిన్సిపాల్ వేముల వీరయ్యలు జెండాను ఏగురవేశారు. మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలు, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ మండలాధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, టీడీపీ ముఖ్య నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య, శనగా నారాయణరెడ్డి, కుమార్, గజ్వేల్లి భాస్కర్, ఉప్పల హనుమంతు, అధికారులు పాల్గొన్నారు.

మార్కాపురం: స్వాతంత్ర్య దినోత్సవం ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయపార్టీల కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పలు ప్రాంతాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక కంభం బస్టాండ్ వద్ద తొలుత జెండాను ఎగురవేశారు. అనంతరం పలు పాఠశాల ల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో, మాజీ ఎమ్మెల్యే అన్నారాంబాబు వైసీపీ కార్యాలయంలో, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆ పార్టీ కార్యాలయాల్లో జెండాలను ఎగురవేశారు. మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో, ప్రెస్‌క్లబ్‌లో జెండాను ఎగుర వేశారు. అదేవిధంగా స్థానిక కోర్టు ఆవరణలో 6వ అదనపు జిల్లా న్యాయాధికారి ఎం.శుభవాణి, జూనియర్ సివిల్ జడ్జి కిషోర్‌కుమార్, అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి బాలాజీలు జెండాకు వందనం చేశారు. అదేవిధంగా స్థానిక కిట్స్, ఎస్ఎస్ హార్టికల్చర్, ఏ1 గ్లోబల్, వీహెచ్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలల్లో జెండావందనం కార్యక్రమాలు నిర్వహించారు.

మార్కాపురం రూరల్ : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బండి లక్ష్మీదేవి అధ్యక్షతన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఎంపీడీవో చందన అధికారులతో కలిసి గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, డీఎల్‌డీవో సాయకుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. గోగులదిన్నె గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు కెనరా బ్యాంకు మేనేజర్ బాలక్‌రామ్ స్కాలర్‌షిప్ చెక్కులను అందించారు.

మండలంలోని బోడపాడు గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల వద్ద నుంచి గ్రామంలోని ప్రధాన వీధులలో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో స్వాతంత్ర్యం కోసం ర్యాలీ నిర్వహించారు. గ్రామ కూడలిలోని రామాలయం వద్ద మానవహారంగా ఏర్పడి గ్రామప్రజలకు స్వాతంత్ర్యదినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సురేఖ, ఉపాధ్యాయులు పి.శ్రీనివాసుల, విజయలక్ష్మి విద్యార్థులు, తల్లి దండ్రులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో కందుల ఓబుల్‌రెడ్డి హాస్పిటల్ అధినేత కందుల గౌతంనాగిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో టీడీపీ గ్రామ నాయకులు బొగ్గు శేఖర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమక్షంలో తన కుమార్తె బొగ్గు భవిత జన్మదిన సందర్భంగా కేక్‌కట్ చేసి పంచుకున్నారు. ఈ సందర్భంగా వేదికపై విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, నాయకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సురేఖ, ఉపాధ్యాయుల పి.శ్రీనివాసులు, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



గిద్దలూరు మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



పుల్లలచెరువులో పాల్గొన్న తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది

తర్లుపాడు : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో, కార్యాలయాలలో 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జయవర్ధన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మీ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వేముల సుధాకర్, ఏవో కార్యాలయం వద్ద వ్యవసాయాధికారి చంద్రశేఖర్‌రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌ఎంసీ చైర్మన్ వెన్నా రాజారామిరెడ్డి, హిందూ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌ఎంసీ చైర్మన్ ఫిరోజ్, పలు పాఠశాలలలో ఎస్‌ఎంసీ చైర్మన్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 300 అడుగుల జాతీయ జెండాను తర్లుపాడు పట్టణంలో జాతీయ సమైక్యత దేశభక్తిని ప్రకటిస్తూ, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. త్వరలో జరగనున్న వజ్రోత్సవ వేడుకలు చిహ్నాన్ని ర్యాలీలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా తర్లుపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పూర్వవిద్యార్థులు పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందజేశారు. మండలంలోని పలు పాఠశాలల్లో స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గిద్దలూరు టౌన్ : ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయాల్లో గురువారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి జాతీయ పతాకాలను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య జడ్పీటీసీ సభ్యుడు బుడత మధుసూదన్, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, కౌన్సిలర్లు లొక్కు రమేష్, గడ్డం భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌యాదవ్, టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు షానేషావలి, బీజేపీ నాయకులు పిడతల రమేష్‌రెడ్డి పాల్గొన్నారు. షాదీఖానాలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కమిటీ సభ్యులు జాతీయపతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. కోర్టు భవనాల సముదాయం నందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎ.ఓంకార్ జాతీయ జెండాను ఎగురవేయగా అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి బి.మేరీసారా దానమ్మ, స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ టి.శ్రీనివాసులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఆర్టీసీ డిపో నందు డిపో మేనేజర్ చంద్రశేఖర్ జెండాను ఎగురవేయగా ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు. పోలీసుస్టేషన్ నందు సీఐ కె.సురేష్ జెండాను ఎగురవేయగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పొదలకొండపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల నందు పాఠశాల యాజమాన్యకమిటీ చైర్మన్ కాల్వ మహేశ్వర్‌రావు జెండాను ఎగురవేయగా హెచ్‌ఎం రామసుబ్బారెడ్డి, సర్పంచ్ ఎ.వెంకటసుబ్బమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ కార్యాలయంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకటరామాంజనేయులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎం.వీ.రమణ, కొప్పరపు నాగేశ్వరరావు, బండారు జయప్రసాద్, మారుతీప్రసాద్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

త్రిపురాంతకం : తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు జి.శ్రీనివాస్, ఎమ్మార్సీలో ఎంఈవో, ఎంపీడీవో కార్యాలయం, పోలీసుస్టేషనులో, ఎన్నెస్పీ కార్యాలయం, విద్యుత్‌శాఖ, వ్యవసాయశాఖ కార్యాలయాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు, పాఠశాలల్లో జెండా ఆవిష్కరించారు.



వైసీపీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, మార్కాపురంలో జెండా వందనం చేస్తున్న న్యాయాధికారులు

వెలిగొండ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ డిమాండ్

మార్కాపురం వన్‌టౌన్, ఆగస్టు 15: వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. స్థానిక రెడ్డి మహిళా కళాశాలలో సీపీఎం జిల్లా శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ.. వర్షాభావంతో పశ్చిమ ప్రకాశంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి సొరంగం నుంచి నీటిని వెంటనే విడుదల చేయాలన్నారు. కృష్ణానది నుంచి వందల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందని ఆ నీటిని ఇటు మళ్లించాలన్నారు. గత ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టు పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆ పొరపాటును ఎన్డీఏ ప్రభుత్వం పునరావృతం కాకుండా నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సీపీఎం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాలనాగయ్య, సోమయ్య, రఫి, వెంకటేశ్వర్లు, అన్వర్, రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



సీపీఎం జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యుదాఘాతంతో గేదెలు మృతి

కొనకనమిట్ల, ఆగస్టు 15 : మండలంలోని గార్లదిన్నె గ్రామంలో విద్యుత్ విద్యుదాఘాతంతో ఐదు గేదెలు మృతిచెందిన ఘటన గురువారం చోటుచేసుకొంది. అందిన వివరాల ప్రకారం, గ్రామ శివార్లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అడవి జంతువుల కోసం విద్యుత్ తీగలను పొలాల్లో కొంతమేర చుట్టారు. అయితే అక్కడకు మేత కోసం గేదెలు వెళ్లాయి. విద్యుత్ తీగలు గేదెలకు తగలడంతో 4 గేదెలు, ఒకదూడ అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతిచెందిన గేదెలు గ్రామానికి చెందిన సానికొమ్ము వెలుగొండారెడ్డికి చెందినవని తెలిపారు. గేదెలు మృతి చెందిన విషయం తెలుసుకున్న వెలుగొండారెడ్డి ఘటన స్థలం చేరుకొని మృత్యువాతపడ్డ గేదెలను చూసి బోరున విలపించారు. పశువులపై ఆధారపడి జీవిస్తున్నాని తమగేదెలు మృతి చెందడంతో ఆర్థికంగా రూ 3లక్షరూపాయలు నష్టం వాటిల్లిందని వాపోయాడు. విద్యుత్ తీగలు ఏర్పాటు చేసిన బాధ్యులపై అధికారులు విచారించి కఠినచర్యలు తీసుకొని ప్రభుత్వం తనను ఆర్థికంగా ఆదుకోవాలని కోరాడు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

పొదిలి, కంభం : పొదిలి సీఐ మల్లికార్జున స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియాల చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ప్రశంసాపత్రాలు అందుకున్న అధికారులను పలువురు అభినందించారు. అదేవిధంగా కంభం మండలం ఎల్.కోట సర్పంచ్ మహబూబ్‌బాషా ఉత్తమ సర్పంచ్‌గా మంత్రి, కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసపత్రం అందుకున్నారు.

మార్కాపురం వన్‌టౌన్ : మార్కాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టులోని అంగన్‌వాడీ కార్యకర్త తోటపల్లి మధుమతి మంత్రి డోలా బాలవీరాంజ నేయస్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

తర్లుపాడు : తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ సర్దార్ హుస్సేన్ బాషా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. మంత్రి, కలెక్టర్ చేతుల మీదగా అవార్డు అందుకున్నారు

ఎర్రగొండపాలెం : ఎర్రగొండపాలెం పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ షేక్ ఖాశీం ఉత్తమ సేవలకు గాను మంత్రి, కలెక్టర్, ఎస్పీ దామోదర్ సమక్షంలో ప్రశంసపత్రం అందుకున్నారు.

త్రిపురాంతకం మండలం కంకణాలపల్లి వీహెచ్‌ఏ జ్యోతి, కానిస్టేబుల్ శివారెడ్డిలు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అవార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వీరిని పలువురు అభినందించారు.



అవార్డు అందుకుంటున్న మహబూబ్‌బాషా, మధుమతి, సర్దార్ బాషా, కాశీం, శివారెడ్డి, పొదిలి సీఐ మల్లికార్జున

ఇంద్ర బస్సులను ఇక్కడే కొనసాగించాలి

పొదిలి, ఆగస్టు 15 : పొదిలి డిపోకు రెండు కొత్త ఇంద్రా కొత్త బస్సులను కేటాయించారు. వాటిని బుధవారం పొదిలి డిపోకు తీసుకొచ్చారు. అయితే వచ్చిన కొత్త సర్వీసులను ఒంగోలుకు పంపి ఒంగోలులో ఉన్న పాత సర్వీసు బస్సులను పొదిలికి తీసుకొస్తారనే సమాచారం వచ్చింది. అది తెలుసుకున్న ప్రయాణికులు, టీడీపీ నాయకులు కొత్త సర్వీసులను ఇక్కడే కొనసాగించాలని డిమాండ్ చేశారు. అయితే వాటిని ఒంగోలుకు పంపించాలని ఆర్ఎం కార్యాలయం నుంచి సమాచారం వచ్చిందని అలా చేస్తే ఒప్పుకునేది లేదన్నారు. టీడీపీ మండల, పట్టణాధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, ముల్లా ఖుద్దూస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ సర్పంచ్ కాటూరి చినబాబుల ఆధ్వర్యంలో పలువురు నాయకులు గురువారం డీఎం సుందరరావుకు స్పష్టం చేశారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ పొదిలిలో ఎప్పటి నుంచో ఉన్న పాత ఇంద్రా బస్సు బీహెచ్‌ఈఎల్ వెళ్లే క్రమంలో తరచూ మరమ్మతులకు గురవుతుందన్నారు. పాత బస్సులో ప్రయాణించాలంటే చాలా ఇబ్బందిగా ఉండేదన్నారు. ప్రస్తుతం పొదిలి డిపోకు కేటాయించిన ఇంద్రా బస్సులను ఒంగోలు పంపించడం ఏమిటని ఇక్కడి ప్రయాణికులు కొత్త బస్సులో ప్రయాణించకూడదా..? అని ప్రశ్నించారు. కనుక ఉన్నతాధికారులతో మాట్లాడి పొదిలి డిపోలోనే ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడి నుంచి పంపితే ఊరుకునేది లేదని, ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని టీడీపీ నాయకులు, ప్రయాణీకులు హెచ్చరించారు.



డిపో మేనేజర్‌తో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

అవీ..ఇవీ..

బీజేపీలో పలువురి చేరిక



బీజేపీలో చేరిన వైసీపీ నాయకులు

గిద్దలూరు, ఆగస్టు 15 : గిద్దలూరు ప్రాంతానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. విజయవాడలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో వారు బీజేపీ కండువా కప్పుకున్నారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి, దిగువమెట్ట సర్పంచ్ బిలావత్ అంజినాయక్, దిగువమెట్టకు చెందిన వైసీపీ నాయకులు డి.మంత్రినాయక్, గిద్దలూరులోని అభయాంజనేయస్వామి దేవస్థాన ధర్మకర్త పాలుగుళ్ల అనసూయమ్మ, హోరో షోరూం నిర్వాహకులు ఎస్.రాజశేఖర్, మాజీ వార్డు సభ్యుడు సీ.హెచ్.పీరయ్యగౌడ్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎ.జనార్ధన్, వైసీపీ నాయకులు ఎన్.భాస్కర్, ఐ.నాగేంద్రనాయక్, భీమానాయక్, సుబ్బారెడ్డి, తదితరులకు పురంధరేశ్వరి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. క్షేత్రస్థాయిలో బీజేపీ పటిష్టానికి కృషి చేయాలని వారికి సూచించారు.

భవిత పాఠశాలలో దుప్పట్లు పంపిణీ

పొదిలి, ఆగస్టు 15 : కల్కి భగవాన్ పరంజ్యోతి, అమ్మ భగవాన్ మానవతాసేవ సమితి ఆధ్వర్యంలో గురువారం భవిత దివ్యాంగ కేంద్రంలోని విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులకు దాతల సహాయ సహకారాలు ఎంతో అవసరం ఉందన్నారు. దాతల సహకారంతో పాఠశాలకు వివిధ రకాల పరికరాలు అందజేస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. సేవా సమిత సభ్యులు నాగశిరీషా, తిషాంత్, చార్విక్‌లు పండ్లు, దుప్పట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో ఐఈడీ షాహీదాబేగం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

మార్కాపురం వన్ టౌన్, ఆగస్టు 15: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులకు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గురువారం ప్రోత్సాహక బహుమతులు అందించారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయిని జ్యోతి తన భర్త ఓబయ్య నాయుడు జ్ఞాపకార్థం నూజివీడు ఐఐఐటీకి ఎంపికైన విద్యార్థినులు అమృతప్రియ, ప్రేమచంద్రికలకు రూ.5వేల చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు ప్రకటించగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, కౌన్సిలర్ కొండయ్య, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పఠాన్ నాగూర్‌ఖాన్, టీడీపీ నాయకులు షేక్ మౌలాలి, ఆలపాటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న నారాయణరెడ్డి

పెన్షనర్స్ ఆధ్వర్యంలో మాజీ సైనికులకు సన్మానం



మాజీ సైనికులను సన్మానిస్తున్న పెన్షనర్లు

పొదిలి, ఆగస్టు 15 : పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ సైనికులను గురువారం ఘనంగా సన్మానించారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పెన్షనర్ల భవనంలో అధ్యక్షుడు ఏ బాదుల్లా అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం దేశ సేవలో పనిచేసి రిటైర్ అయిన 20మంది మాజీ సైనికులను పెన్షనర్ల తరఫున ఘనంగా సన్మానించారు. దేశంకోసం వారు చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున తమను గుర్తుంచుకొని పెన్షనర్ల సమక్షంలో మాజీ సైనికులను ఆహ్వానించి సన్మానించడం చాలా సంతోషంగా ఉందని పలువురు మాజీ సైనికులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సీనియర్ సైనికులు పత్రా కొండయ్య, పెరిక ప్రేమ్‌నాథ్‌లు ఆనందాన్ని వెలిబుచ్చారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏ వీరారెడ్డి, కోశాధికారి చిట్టిశెట్టి సుబ్బారావు, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ డీఎల్ నరసింహారావు, కార్యనిర్వాహక కార్యదర్శి కేజే మోహన్‌రావ్, మహిళా కార్యదర్శి దానమ్మ తదితర పెన్షనర్లు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటిన్

గిద్దలూరు టౌన్, ఆగస్టు 15 : పేదల ఆకలి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తున్నదని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు భాగాన ఉన్న అన్నా క్యాంటీన్‌ను ఆయన పరిశీలించారు. మొదటి విడతలో రాష్ట్రంలోని 99 క్యాంటీన్లను ప్రారంభిస్తుండగా రెండవ విడత ఈనెల 31వ తేదీన గిద్దలూరు అన్నా క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల క్యాంటీన్‌ను మరమ్మతులు చేపట్టి తుదిరూపులు దిద్దుకున్న తరువాత ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



అన్నక్యాంటిన్‌ను పరిశీలిస్తున్న అశోక్‌రెడ్డి

విద్యార్థులకు బహుమతుల అందజేత

పెద్దదోర్నాల, ఆగస్టు 15 : ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉత్తమ మార్కులు పొందిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కెనరాబ్యాంకు యాజమాన్యం నగదు ప్రోత్సాహం అందజేసింది. 8, 9, 10 తరగతి విద్యార్థినులకు రూ.5,000లు, 6, 7 తరగతుల విద్యార్థులకు రూ.3,000లు చొప్పున వారి పేరుతో అకౌంటులో వేసి పాసుపుస్తకాలు అందజేశారు. అదేవిధంగా వీఎంటార్ఫ్ ఆధ్వర్యంలో గత ఏడాది సైన్స్‌లో ఉత్తమ మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2,000లు నగదు అందజేశారు. పెద్ద బొమ్మలాపురంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో మార్కులు పొందిన విద్యార్థులకు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపసంచాలకులు అన్నపురెడ్డి వీరారెడ్డి తల్లిదండ్రులు సాలమ్మ, చిన్నవీరారెడ్డి జ్ఞాపకార్థం రూ.10,000లు నగదు, ప్రశంసాపత్రం అందజేశారు. ఈ వేడుకల్లో ఎంఈవో మస్తాన్‌నాయక్ హెచ్‌ఎం ఎస్‌వీ నారాయణ రెడ్డి, ఈవో మోహన్‌రావు, ఆయా శాఖల అధికారులు, టీడీపీ నాయకులు దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, దేసు నాగేంద్రబాబు, చల్లా వెంకటేశ్వర్లు, షేక్ ఇస్మాయిల్, బాష, బట్టు సుధాకర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు గండి వీరారెడ్డి, జనసేన నాయకులు, వైసీపీ మండల అధ్యక్షులు ఘంటా వెంకట రమణా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు వ్యక్తులపై దాడి

గిద్దలూరు టౌన్, ఆగస్టు 15 : వైసీపీని వీడి బీజేపీలో చేరిన ముగ్గురు వ్యక్తులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడిచేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వైసీపీ నాయకులైన కో-ఆప్షన్ మెంబర్ షేక్ మస్తాన్‌వలి, హీరో షోరూం నిర్వాహకులు నన్నెబోయిన రాజశేఖర్, పీరయ్యగౌడ్ గురువారం విజయవాడ వెళ్లి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి సమక్షంలో వైసీపీని వీడి బీజేపీలో చేరారు. అనంతరం సాయంత్రం గిద్దలూరు వచ్చారు. వీరు రైల్లో రైల్వేస్టేషన్‌కు వచ్చిన వెంటనే గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ప్రతిఒక్కరూ దేశ ఔన్నత్యాన్ని చాటాలి

» ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, ఆగస్టు 15: ప్రతి భారతీయుడు మన జాతి ఔన్నత్యాన్ని చాటాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద గురువారం ఎమ్మెల్యే జాతీ య జెండాను ఎగురవేశారు. తొలుత పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద జాతీయజెండాను ఆవిష్క


కనిగిరిలోని కళాశాలలో శాంతి కపోతాలను ఎగురవేస్తున్న డాక్టర్ ఉగ్ర

రించారు. ఈసందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగా నేడు స్వేచ్ఛా వాయువులు ఆశ్వాదిస్తున్నామన్నారు. అనంతరం సీఐ కార్యాలయం, పోలీస్‌స్టే షన్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి, మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ బాలికల హైస్కూల్, మోడల్‌స్కూల్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక ఎంహెచ్ఆర్ ప్రయివేటు పాఠశాలలో జాతీయజెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పావురాలను వదిలారు. ప్రతిఒక్కరూ శాంతి మార్గంలో నడవాలని సందేశమిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మున్సిపల్ ఛైర్మన్ గఫార్, వైస్‌ఛైర్మన్ పులి శాంతి, ఎంపీపీ ప్రకాశం, కనిగిరి క్లస్టర్ నాయకులు దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్రోద్యమంలో కనిగిరికి ప్రముఖ స్థానం ఉందని సీపీఐ నాయకుడు వై.రవీంద్రబాబు అన్నారు. స్థానిక మహాలక్ష్మమ్మ చెట్టు వీదిలో నగరికంటి బసవయ్య తనయుడు సుబ్బారావు ఆధ్వర్యంలో దర్శి చెంచయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ (ఎండ్లూరి సాల్మన్‌రాజు) రోడ్డులో ఎన్టీయార్ అభిమానులు జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో తాత పూడి ఐజాక్, యస్దాని బాషా(పులి), బడేబాయి, నన్నేభాయి, ఉంగరాల భాషా, జేవీవీ గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని కంచర్లవారిపల్లి హైస్కూల్‌లో టీడీపీ మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసులురెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీనివాసులురెడ్డి బహుమతులు అందజేశారు. అలాగే, చాకిరాల హైస్కూల్‌లో వినూత్నంగా సంబరాలు నిర్వహించారు.


కనిగిరి ఆర్డీవో కార్యాలయం వద్ద జాతీయజెండాను ఎగురవేసి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, ఆర్డీవో జాన్ ఇర్విన్ తదితరులు

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

దర్శి, ఆగస్టు 15: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకల్లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్, తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్ , నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ, నగరపంచాయతీ కార్యాలయంలో ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైసీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సుధారాణి జాతీయపతాకాలను ఎగురవేశారు. సర్కిల్ కార్యాలయంలో సీఐ వైరామారావు జాతీయ జండాను ఎగుర వేశారు పలు ప్రభుత్వ ప్రవేట్ విద్యాలయాల్లో మువ్వన్నెల జండా రెపరెపలాడింది. ఈసందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు జాతీయ నాయకుల వేషాలు ధరించి ర్యాలీల్లో పాల్గొన్నారు.

పామూరులో.. పామూరు, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం మండల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.సురేష్, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు. పామూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అల్లూరి రాగమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్, సర్కిల్ కార్యాలయంవద్ద ఎస్ఐ ఎం.సైదుబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే, మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.


తాళ్లూరు: ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు


పామూరు ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ లక్ష్మి

మండలంలోని వీరభద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం కోటిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ పువ్వాడి జయమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గత ఏడాది పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు దాతలు బహూకరించిన నగదును అందజేశారు.

పామూరు ఎస్సీ ఏఎస్ఐ శీనప్ప మంత్రి డోలా బాలాంజనేయ స్వామి, జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఒంగోలు మెమెంటో అందుకున్నారు.

పీసీపల్లిలో.. పీసీపల్లి, ఆగస్టు 15: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురు వారం మండలంలో ఘనంగా జరిగాయి. ఎంపీపీ జఘన్య, తహసీల్దార్ ఉష, ఎస్సై రమేష్‌బాబు ఆయా కార్యాల యాల వద్ద జాతీయజెండాను ఎగురవేశారు. పాఠశాలల వద్ద విద్యా కమిటీ ఛైర్మన్‌లు, సచివాలయాల వద్ద గ్రామ సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగరవేశారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుమేరకు గ్రామాల్లోని ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగర వేశారు.


దర్శి: తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో జెండా వందనం చేస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, తదితరులు


పీసీపల్లి: ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ జఘన్య, అధికారులు

కురిచేడులో.. కురిచేడు, ఆగస్టు 15: కురిచేడు మండలంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల ఎండా రెపరెపలాడింది. ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, తహసీల్దార్ రజనీదేవి, ఎస్ఐ శ్రీకాంత్, సర్పంచ్ కిష్టయ్య, ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసీ కమిటీ ఛైర్మన్లు, ప్రయివేటు పాఠశాలల్లో కరస్పాండెంట్లు జాతీయ జెండాను ఎగురవేశారు.

దొనకొండలో.. దొనకొండ, ఆగస్టు 15: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ రమాదేవి, ఎంపీపీ బొరిగొర్ల ఉషా మురళి, ఎస్ఐ సంపత్ కుమార్, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దునుమని ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగ, ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలు, గ్రామ సచి వాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో వసంతరావునాయక్, ఎంఈవో సాంబశివరావు, జడ్పీటీసీ సుధాకర్, పలువురు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు. రైల్వేస్టేషన్ వద్ద గల మహాత్మగాంధి విగ్రహానికి పలువురు రాజకీయ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ముండ్లమూరులో.. ముండ్లమూరు, ఆగస్టు 15: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ లక్ష్మీనారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు వేముల పద్మ, ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు, విద్యుత్ ఏఈ ఎస్.వీరబ్రహ్మం ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఏపీ మోడల్ స్కూల్ వద్ద విద్యా కమిటీ ఛైర్మన్ వీరపనేని రాంబాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఎస్ఎంసీ ఛైర్మన్ చొక్కా శేషయ్య మారెళ్ళ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఛైర్మన్ పూరిమెట్ల యల్లయ్య, గ్రంథాలయం వద్ద జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కోటా హనుమంతరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల వద్ద ఛైర్మన్‌లు, గ్రామ సచివాలయాల వద్ద సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు జాతీయ జెండాలను ఎగుర వేశారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రప టాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పదో తరగతి పరీక్షల్లో మండల టాపర్‌గా నిలిచిన కమ్మవారిపాలెంకు చెందిన దామా పూర్ణిమ వెంకట నందిని, వారి తల్లిదండ్రులు ఏడుకొండలు, రమాదే విలను వేముల పంచాయతీ సర్పంచ్ గజ్జల ఆదెమ్మ, సుబ్బారెడ్డి, హెచ్ఎం టాన్యా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేశారు.

ఉత్తమ అధికారులుగా ఎంపికైన ముండ్లమూరు వీఆర్వో చల్లా బ్రహ్మతేజ, మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సింగంశెట్టి సత్యనారాయణ, కానిస్టేబుల్ మరియ బాబు ఒంగోలులో మంత్రి డాక్టర్ స్వామి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

తాళ్లూరులో.. తాళ్లూరు, ఆగస్టు 15: మండలంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, తహసీల్దార్ పి.శింగారావు, ఎస్ఐ విజయకుమార్, డీఈ ఎంపీ శ్యాంప్రసాద్, వైద్యురాలు షేక్‌ఖాదర్ మస్తాన్‌బీ ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. బీసీ బాలికల వసతి గృహం వద్ద సంక్షేమాధికారి తెరేజమ్మ, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ కె.ఆంజనేయులు, ఉన్నత పాఠశాల వద్ద హెచ్ఎం శ్రీనివాసరావు ,కస్తూర్బా విద్యాలయం వద్ద ఎస్‌వో జి.సుజిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. తూర్పు గంగవరం, నాగంబొట్లపాలెం, శివరాంపురం, బొద్దికూరపాడు హైస్కూళ్ల వద్ద ప్రధానోపాధ్యాయులు, శ్రీసరస్వతీ హైస్కూలు వద్ద కరస్పాండెంట్ అధినేత ఏవీ రమణారెడ్డి, శ్రీపీబీసీ స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు జాతీయ జెండాలను ఎగురవేశారు.

మండలంలోని గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు, పాఠశాలల వద్ద హెచ్ఎంలు త్రివర్ణపతాకాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డి, మానం రమేష్‌బాబు, వేణుబాబు, వెంకట్రావు, నరసింహారావు, ఎంపీడీవో యుగకీర్తి, ఈవోఆర్డీ కేజీఎస్ రాజు, ఎంఈవోలు జి.సుబ్బయ్య, సుధాకర్ రావు, మండల కోఆప్షన్ సభ్యుడు కరిముల్లా, సర్పంచ్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

ఈఓఆర్డీ కేజీఎస్ రాజు మంత్రి బాలవీరాంజనేయస్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ విస్తరణాధికారి అవార్డు అందుకున్నారు.

విద్యార్థులు దేశభక్తితో ముందుకు సాగాలి

సీఎస్‌పురం(పామూరు) ఆగస్టు 15: దేశభక్తితో విద్యార్థులు ముందుకు సాగాలని టీడీపీ కొవిలంపాడు గ్రామ అధ్యక్షుడు షేక్ నాయబ్‌రసూల్ సూచించారు. గురువారం సీఎస్‌పురం మండలంలోని కొవిలంపాడు ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జండాను ఆవిష్కరించారు. శీలంవారిపల్లి గ్రామంలో గల కదిరిబాబురావు అగ్రికల్చర్ కళాశాలలో కరస్పాండెంట్ కదిరి పార్థసారథి జాతీయ జెండాను ఎగురవేశారు.

ప్రభుత్వాసుపత్రిలో ఓపీ బ్లాక్ ప్రారంభం

కనిగిరి, ఆగస్టు 15: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గురువారం నూతనంగా ఓపీ బ్లాకును ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ప్రారంభించారు. గతంలో ఆసుపత్రిలోని భవనం శిథిలంగా నిరుపయోగంగా ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఆభవనాన్ని బాగు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చి ఓపీ బ్లాకుగా మార్చారు. ప్రభుత్వాసుపత్రిలో మేలైన వైద్యం అందించాలన్నాదే తన లక్ష్యమని ఈసందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ అబ్దుల్‌కలాం, డిప్యూటీ డీఎంహెచ్‌వో సృజన, మున్సిపల్ ఛైర్మన్ గఫార్, టీడీపీ నాయకులు దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, సిద్దాటపు వెంకటరెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోపాడు సచివాలయంలో ఎగరని జాతీయ జెండా


మోపాడు సచివాలయం వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

పామూరు, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. అయితే, మండలంలోని మోపాడు గ్రామ సచివాలయంలో జాతీయ జెండాను ఎగురవేయలేదు. మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా సచివాలయ తలుపులు తెరవలేదు. అధికారుల తీరుపై గ్రామస్థులు సచివాలయం వద్ద నిరసన తెలిపారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సర్పంచ్ వరలక్ష్మి స్వగ్రామమైన మోపాడు సచివాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మద్యం స్వాధీనం

కురిచేడు, ఆగస్టు 15: కురిచేడులో స్వాతంత్ర్య దినోత్సవం రోజున అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరిని ఎస్ఐ శ్రీకాంత్ అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 40 క్వార్టర్ బాటిళ్ళు, 51 బీరు బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.



స్వాధీనం చేసుకున్న మద్యంతో ఎస్ఐ శ్రీకాంత్

సైన్స్ పరికరాలను అందజేసిన పూర్వ విద్యార్థులు


ముండ్లమూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు సైన్స్ పరికరాలను అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ముండ్లమూరు, ఆగస్టు 15: ముండ్లమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 80వేలు విలువ చేసే సైన్స్ పరికరాలను గురువారం 1994- 95లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు హెచ్ఎం మాధవిలతకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సాయం చేయడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్‌లు వీరపనేని రాంబాబు, డొక్కా శేషయ్య, మాజీ సర్పంచ్ ఇందూరి పిచ్చిరెడ్డి, పూర్వవిద్యార్థులు చింతల గురవారెడ్డి, పుచ్చా రవీంద్రారెడ్డి, బిజ్జం రమణారెడ్డి, పందుగుల శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోట్రావులపాడులో గ్రామోత్సవం

పామూరు, ఆగస్టు 15: మండలంలోని మోట్రావులపాడు గ్రామంలో పోలేరమ్మ, పోతురాజు, సహిత శిఖర కలశ ప్రతిష్ఠ మహా కుంభాభిషేక మహోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం రెండవరోజు పలు హోమాలను అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామోత్సవం నిర్వహించి అభిషేకాలు, పారాయణాలు, గణపతి, చండీ క్షీరాభిషేకాలు, సామూహిక కుంకుమార్చన హోమాలు నిర్వహించారు.

శాంతిభద్రతల కల్పనే లక్ష్యం

» డీఎస్పీ లక్ష్మీనారాయణ



సిబ్బందితో మాట్లాడుతున్న డీఎస్పీ లక్ష్మీనారాయణ

ముండ్లమూరు, ఆగస్టు 15: శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావును ఆదేశించారు. మండలంలో ఏ గ్రామంలోనైనా గొడవలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో రాత్రుల సమయంలో దొంగతనాలు జరగకుండా పోలీసులు గస్తీ తిరగాలని ఆదేశించారు. ప్రతిరోజు వాహనాలను తనిఖీ చేయాలన్నారు. ప్రధానంగా దేవాలయాలు, బ్యాంకుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుచేసే విధంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులతో మాట్లాడాలన్నారు. శంకరాపురంలో ఇటీవల జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఆ గ్రామాన్ని డీఎస్పీ సందర్శించి కౌన్సెలింగ్ చేశారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడుతూ గొడవలు పడకుండా అందరూ కలసిమెలసి ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ప్రధానంగా రైతుల ట్రాన్స్‌ఫారాల చోరీపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు, రైటర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన బస్‌షెల్టర్లు ప్రారంభం

దర్శి, ఆగస్టు 15: స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో నూతనంగా నిర్మించిన రెండు ఎన్టీఆర్ బస్ షెల్టర్లను టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం రాత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దర్శి పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా బస్ షెల్టర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రజల అవసార్థం నగర పంచాయతీ ఆధ్వర్యంలో అద్దంకి వైపు వెళ్లే మార్గంలో ప్రయాణికుల కోసం ఒకటి, కురిచేడు వైపు వెళ్లే మార్గంలో మరొకటి ఏర్పాటుచేసినట్టు చెప్పారు. భవిష్యత్తులో పొదిలివైపు వెళ్లే ప్రయాణికుల కోసం మరో బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామన్నారు.. దర్శి నగర పంచాయతీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి మోడల్ టౌన్‌గా మారుస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్‌ఛైర్మన్ జి.స్టీవెన్, కమిషనర్ వై.మహేశ్వరరావు, బొగ్గరపు సుబ్బారావు తదిరులు పాల్గొన్నారు.


గడియార స్తంభం సెంటర్‌లో నూతన బస్‌షెల్టర్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ప్రభుత్వ భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన

దర్శి, ఆగస్టు 15: దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్డులో ప్రభుత్వ కార్యాలయాల భవన సముదాయ నిర్మాణానికి స్థలాన్ని గురువారం టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, నగర పంచాయతీ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్, కమిషనర్ వై.మహేశ్వరరావు పరిశీలించారు. ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయ ఆవరణలో 2.5 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. గతంలో అక్కడ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల క్వార్టర్లు వుండేవి. ప్రస్తుతం అవి శిథిలమై ఎంతో విలువైన స్థలం నిరుపయోగంగా ఉంది. దర్శి-కురిచేడు ప్రధాన రోడ్డు ఆనుకుని ఉన్న ఆ స్థలంలో ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే ప్రజలకు అందుబాటులో వుంటాయని నిర్ణయానికి వచ్చారు. అక్కడ నగర పంచాయతీ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, మరికొన్ని కార్యాలయాల నిర్మాణానికి అనువుగా ఉంటుందని ఆ స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ రాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, కౌన్సిలర్ వీసీరెడ్డి, జూపల్లి కోటేశ్వరరావు, గుర్రం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణానికి స్థలపరిశీలన చేస్తున్న అధికారులు, నాయకులు

ఉత్తమ సేవలకు పురస్కారాలు

కనిగిరి, ఆగస్టు 15: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వాధికారులు, సిబ్బంది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఒంగోలులో ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. ఆర్డీవో జాన్‌ఇర్విన్ ఉత్తమ ఆర్డీవోగా, రజనీకుమార్ ఉత్తమ సీసీగా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సాంఘిక సంక్షేమశాఖా మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చేతులమీదుగా ఉత్తమ సేవా పురస్కార పత్రాలను అందుకున్నారు. అలాగే, సీఎస్‌పురం మండలంలో లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న జీడీ కరుణాకర్ ఉత్తమ సేవలందించినందుకు అవార్డు అందుకున్నారు.

తాళ్లూరు: తాళ్లూరు ఏఎస్సై మోహన్‌రావు ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. గురువారం ఒంగోలులో మంత్రి డాక్టర్ స్వామి, ఎస్పీ ఏఆర్ దామోదర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అలాగే, దోసకాయలపాడు రైతుసేవా కేంద్రంలో పనిచేస్తున్న ఏహెచ్ఏ పి.అంకయ్య ఉత్తమ ఏహెచ్ఏ అవార్డును మంత్రి డాక్టర్ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా అందుకున్నారు.


కలెక్టర్, మంత్రి స్వామి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకుంటున్న ఆర్డీవో జాన్‌ఇర్విన్



బాపట్ల: జెండా ఆవిష్కరణ అనంతరం సెల్యూట్ చేస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడీ, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

స్వాతంత్ర్య సంబరాలతో గురువారం జిల్లా పులకించింది. మువ్వన్నెల రెపరెపలు, జాతీయ జెండా రంగుల అలంకరణలతో పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సంస్థలు నూతన శోభను సంతరించుకున్నాయి. చిన్నారుల నుంచి అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధుల వరకు పంద్రాగస్టు పండుగలో పాల్గొన్నారు. దేశభక్తిని చాటుతూ చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేయగా ఆయా కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లో వాడవాడలా ప్రజలు పంద్రాగస్టు పండుగను వేడుకగా జరుపుకున్నారు. వాడవాడలా జాతీయ పతాకాల ఆవిష్కరణలు జరిగాయి. గుంటూరు పరేడ్ గ్రౌండ్‌లో, నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో, బాపట్లలో పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవాలు అట్టహాసంగా జరిగాయి. గుంటూరులో నారా లోకేశ్, పల్నాడులో నాదెండ్ల మనోహర్, బాపట్లలో గొట్టిపాటి రవి కుమార్‌లు జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించి సందేశమిచ్చారు.

ఇది ప్రజా ప్రభుత్వం

- ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తాం
- ప్రజలను భయపెట్టిన ల్యాండ్‌టైటిలింగ్ రద్దు
- 78వ స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి గొట్టిపాటి

బాపట్ల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నది ప్రజా ప్రభుత్వం. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తాం.. అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బాపట్లలోని పరేడ్ గ్రౌండ్‌లో గురువారం 78వ స్వాతంత్ర్య జిల్లా స్థాయి వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అధికారంలోకి రాగానే రద్దు చేశామన్నారు. జగన్ బొమ్మతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలోనే రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నామని చెప్పారు. సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామన్నారు.

మొక్కలతో ఆహ్వానం..

పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో మంత్రి గొట్టిపాటి పోలీసు కవాతును వీక్షించారు. వాహనంలో ముందు వరుసలో మంత్రితో పాటు ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడీ, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఉన్నారు. దేశభక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. అంగన్‌వాడీ చిన్నారుల జాతీయ నేతల వేషధారణలు విశేషంగా ఆకట్టుకున్నారు. చిన్నారుల ఆటపాటలకు ప్రేక్షకులు కరతాళ ధ్వనులు తోడవడంతో పరేడ్ గ్రౌండ్ ప్రాంగణమంతా జెండా పండుగ శోభను సంతరించుకుంది. అతిథులకు చిన్నారులు మొక్కలను బహుమతిగా ఇచ్చి ఆహ్వానం పలకడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. అమరవీరుల కుటుంబాలను మంత్రి గొట్టిపాటి ఘనంగా సత్కరించారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య మనువడి భార్య చీరాలకు చెందిన పింగళి రమాదేవిని, స్వాతంత్ర్య సమరయోధుడు యారం అంకయ్య భార్య యాజలి గ్రామానికి చెందిన యారం అన్నమ్మ, ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన మరుప్రోలు జశ్వంత్‌రెడ్డి తల్లి వెంకటేశ్వరమ్మ, తండ్రి శ్రీనివాస రెడ్డిలను సన్మానించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ విభాగాలు ఏర్పాటు చేసిన 17 స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు



పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

జిల్లా ప్రగతిని చాటిన శకటాలు

బాపట్ల: జిల్లా ప్రగతిని చాటిచెప్పేలా స్వాతంత్ర్య వేడుకల్లో శకటాల ప్రదర్శన సాగింది. సోలార్ విద్యుత్ వల్ల ఉపయోగాలు, ఉచిత విద్యుత్ వంటి ప్రదర్శనలను విద్యుత్ శకటంపై ఏర్పాటు చేయగా మంత్రి రవికుమార్ రిమోట్ బటన్ నొక్కి వాటి పనితీరును పరిశీలించారు. ఈ శకటానికి మొదటి బహుమతిని ప్రకటించి డీఈ ఆంజనేయులు, ఏఈ పెరుగు శ్రీనివాసరావులకు మంత్రి బహుమతి అందజేశారు. గృహనిర్మాణశాఖకి ద్వితీయ, విద్యాశాఖకి తృతీయ, మున్సిపాల్టీ అన్న క్యాంటీన్ శకటానికి కన్సోలేషన్ బహుమతులు లభించాయి. పనితీరులో ప్రతిభ చూపిన జిల్లా అధికారులకు మంత్రి ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎస్పీ తుషార్‌డూడీ, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, ఎంఎం.కొండయ్య, జేసీ బి.సుబ్బారావు, డీఆర్వో సి.హెచ్. సత్తిబాబు, ఆర్డీవో గంధం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రథమ బహుమతి సాధించిన బాపట్ల విద్యుత్‌శాఖ శకటం



ద్వితీయ బహుమతి సాధించిన గృహ నిర్మాణశాఖ శకటం



తృతీయ బహుమతి సాధించిన విద్యాశాఖ శకటం



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తదితర నాయకులు





జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య మనవడి భార్య రమాదేవిని సన్మానిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్ డూడీ



చీరాల మునిసిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య



అంగన్‌వాడీ కేంద్రాలలో జాతినేతల వేషధారణలో ఉన్న చిన్నారులను అభినందిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే నరేంద్రవర్మ, కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్ డూడీ తదితరులు



నరసాయపాలెం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినుల నృత్యప్రదర్శన



బాపట్ల పట్టణంలోని అక్బర్‌పేట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన



పోలీసుల నుండి గౌరవ వందన స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేశ్ చిత్రంలో కలెక్టర్, ఐజీ, ఎస్పీ

2047కి.. వికసిత ఆంధ్ర

- గుంటూరు వేడుకల్లో మంత్రి నారా లోకేశ్

గుంటూరు(ఆంధ్రజ్యోతి): దార్శనికతతో పని చేసే చంద్రబాబునాయుడు వికసిత భారత్ 2047 స్ఫూర్తితో వికసిత ఆంధ్రకు రూపకల్పన చేశారని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గుంటూరులోని పోలీసు పరేడ్‌గ్రౌండ్స్‌లో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జెండా ఆవిష్కరించిన అనంతరం లోకేశ్ ప్రసంగించారు. వికసిత ఆంధ్ర లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్‌ని అక్టోబరు 2వ తేదీకి రూపొందించి మహాత్మాగాంధీ జయంతి రోజున ఆవిష్కరిస్తామన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అమరావతి కోసం కేటాయించిన రూ.15 వేల కోట్లతో రాజధానిలోని ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామన్నారు. అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారికి అత్యవసర చికిత్స చేసేందుకు స్టెమి కార్యక్రమంలో భాగంగా 5 ఆస్పత్రుల్లో రూ.40 వేల ఖరీదైన ఇంజక్షన్లను ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు.



జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్, వందనం చేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు

లక్ష్యాల సాధనకు ప్రణాళిక

- పల్నాడు వేడుకల్లో మంత్రి మనోహర్

నరసరావుపేట(ఆంధ్రజ్యోతి): జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే ప్రగతి లక్ష్యాల సాధనకు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంణంలో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జెండా ఆవిష్కరించిన అనంతరం మనోహర్ ప్రసంగించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఏటా 15 శాతం అభివృద్ధిని సాధించే దిశగా 2024-29 ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. 7,500 హెక్టార్లలో బిందు, తుంపర్ల సేద్యం అమలుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. గోదావరి పెన్నా నదుల అనుసందానంలో రూ.6020.15 కోట్లతో చేపట్టిన మొదటి దశ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. నరసరావుపేటలోని క్రీడా ప్రాంగణంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఖేలో ఇండియా పథకం కింద రూ.4.50 కోట్లు మంజూరయ్యాయన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు

- జిల్లా అధికారులకు సేవా పురస్కారాలు





అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్, ఎస్పీ సీసీ హరికృష్ణ, రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ, క్రైమ్ డీఎస్పీ పి.జగదీష్‌నాయక్, డీసీఆర్‌బీ సీఐ బాల మురళీకృష్ణలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ జె.వెంకటమురళీ. ఎస్పీ తుషార్ డూడీ, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్ర వర్మ, ఎం.ఎం.కొండయ్య. ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, ఆగస్టు 15: స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా జిల్లా అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలను మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ జె.వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడీ, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, ఎం.ఎం.కొండయ్య, తదితరులు అందజేసి అభినందించారు. జాయింట్ కలెక్టర్ బి.సుబ్బారావు, డీఆర్వో సి.హెచ్.సత్తిబాబు, ఆర్డీవోలు గంధం రవీందర్, జి.సూర్యనారాయణరెడ్డి, బి.ఎస్.హేలా షారోను, డీఆర్‌డీఏ పీడీ వై.పిచ్చిరెడ్డి, పౌరసరఫరాల శాఖాధికారి విలియమ్స్, వ్యవసాయశాఖాధికారి వై.రామకృష్ణ, పంచాయతీ అధికారి రవి కుమార్, వ్యవసాయ మార్కెటింగ్ అధికారి కె.రమేష్ బాబు, మత్స్యశాఖ జేడీ డాక్టర్ పి.సురేష్, సాంఘిక సంక్షేమశాఖ ఏడీ జె.రాజా దెబోరా, ఆర్టీవో ఆర్.సురేష్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.వి జయమ్మ, ఆర్‌అండ్‌బీ ఈఈ వి.శ్రీనివాసరావు, ఆడిట్ ఆఫీసర్ ఎం.భాగ్యారావు, ఉద్యానశాఖాధికారి పి.జెస్నెమ్మ, జిల్లా హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎవి.శేషకుమార్, ట్రెజరీ ఆఫీసర్ ఆర్.శివకామేశ్వరి, ప్లానింగ్ అధికారి కె.శ్రీనివాసరావు, మైన్స్ అధికారి ఆర్.రాజేష్‌కుమార్, ఫైర్ ఆఫీసర్ సి.మాధవనాయుడు, ఎస్ఈ జి.ఆంజనేయులు తదితరులకు సేవా పురస్కారాలు అందజేశారు.

- జిల్లాలో ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులు కూడా మంత్రి నుంచి పురస్కారాలు అందుకున్నారు. ఏఎస్పీ విఠలేశ్వర్, ఎస్పీ సీసీ హరికృష్ణ, రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ, క్రైమ్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, డీసీఆర్‌బీ సీఐ బాలమురళీకృష్ణ, చుండూరు సీఐ సి.హెచ్.ఎల్.ఎన్. శ్రీనివాస్, అద్దంకి టౌన్ సీఐ పి.కృష్ణయ్య, చీరాల రూరల్ సర్కిల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ, ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమ ఇన్‌చార్జి సీఐ సి.హెచ్.సింగయ్య, ఎస్‌బీ సీఐ కె.శ్రీనివాసరెడ్డి, ఏఆర్‌డీఎస్పీ ఎస్.చంద్రమోహన్, అడ్మిన్ ఆర్ఐ షేక్.మౌలుద్దీన్, ఐటీ కోర్ ఎస్ఐ నాయబ్ రసూల్ తదితరులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

సబ్‌స్టేషన్లకు ప్రతిపాదనలు పంపండి

- విద్యుత్ అధికారులకు మంత్రి రవి ఆదేశాలు

బాపట్ల, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): లోడ్ ఎక్కువ పడే చోట సబ్‌స్టేషన్లకు ప్రతిపాదనలు పంపాలని విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక వ్యవసాయ కళాశాల గెస్ట్‌హౌస్‌లో ఉన్న మంత్రి రవికుమార్‌ను గురువారం జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఆంజనేయులు, ఏఈ పెరుగు శ్రీనివాస్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో విద్యుత్ విభాగం పరిస్థితిపై మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల టౌన్‌లో సబ్‌స్టేషన్ నిర్మాణానికి గతంలో శంకుస్థాపన జరిగిందని దానిని పూర్తి చేయాలని మంత్రి దృష్టికి వారు తీసుకెళ్లారు. స్థానిక ఎమ్మెల్యే అభిప్రాయం మేరకు సబ్‌స్టేషన్లు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ సుబ్బారావు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి అద్దంకి నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.



విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి

అన్న క్యాంటీన్ ప్రారంభం నేడే

బాపట్ల, ఆగస్టు 15: పేదలకు రూ.5 కే ఆహారం అందించే అన్న క్యాంటిన్లు శుక్రవారం నుంచి అందుబాటులోకి రానున్నాయి. బాపట్ల సూర్యలంకరోడ్డులోని మీ సేవ కేంద్రం పక్కనే నూతన హంగులతో రూపుదిద్దుకున్న అన్న క్యాంటిన్ ను శుక్రవారం ఉదయం లాంచనంగా ప్రారంభించేందుకు సిద్ధం చే శారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, కలెక్టర్ జె.వెంకటమురళి తదితరులు ప్రారంభించే ఈ క్యాంటీన్‌లో ప్రతి రోజు ఉదయం టిఫెన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందించే ఏర్పాటు చేశారు.



ప్రారంభానికి ముస్తాబైన అన్న క్యాంటీన్


పోటీ పడుతున్న ఎడ్ల జత

టీడీపీ ఆధ్వర్యంలో ఎడ్ల బండలాగుడు పోటీలు

బల్లికురవ, ఆగస్టు 15 : గ్రామీణ ప్రాంతాల్లో ఎడ్ల బండ లాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయమని జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ఈదర హరిబాబు అన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బల్లికురవలో టీడీపీ ఆధ్వర్యంలో ఎడ్ల బండలాగుడు పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈదర హరిబాబు, టీడీపీ యువనాయకులు గొట్టిపాటి కమల్ కిషోర్ (బాబీ) హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ వ్యవసాయం అంటే గుర్తుకు వచ్చేది ఎడ్లు అని ఇప్పుడు ఎడ్ల పెంపకం తగ్గుతున్న రోజుల్లో మరలా వాటిని రైతులకు గుర్తు చేసేలా ఎడ్ల బండలాగుడు పోటీలను టీడీపీ పార్టీ నేతలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. బండ లాగుడు పోటీలకు పలు ప్రాంతాల నుంచి ఏడు జతలు రాగా, ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తిలకించేందుకు పలు గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం విజేతలకు వారు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు గొట్టిపాటి లక్ష్మయ్య, పావులూరి సత్యనారాయణ, మలినేని గోవిందరావు, గొట్టిపాటి చౌదరిబాబు, చిట్టిపోతు మస్తానయ్య, బెల్లంకొండ సుబ్బారావు, గొట్టిపాటి అనిల్ పాల్గొన్నారు.

విజేతల వివరాలు

ఎడ్ల బండ లాగుడు పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా ఇనిమెళ్ల గ్రామానికి చెందిన కటకం వెంకటేశ్వర్లు ఎడ్ల జత 2957 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలవగా రూ.50వేల నగదును అందజేశారు. రెండో స్థానంలో భూపాల్ అనే రైతు ఎడ్లు 2896 అడుగులు లాగి రూ.40వేల నగదును అందజేశారు. మూడోస్థానంలో ఆర్ఆర్ మెమోరియల్ ఎడ్లు 2870 అడుగుల దూరం లాగి రూ.30 వేల బహుమతిని అందజేశారు. నాలుగు, అయిదు ఆరు స్థానాల్లో నిలిచిన ఎడ్ల జతలకు కూడా బహుమతులను దాతలు అందజేశారు.


అద్దంకిలో కొళాయి నుంచి వచ్చిన మురుగు నీరు

కొళాయిల నుంచి మురుగు నీరు

అద్దంకి, ఆగస్టు 15 : అద్దంకి పట్టణంలో కుళాయిలకు తరచూ రంగు మారిన నీరు సరఫరా అవుతుండడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాకానిపాలెం ట్యాంక్ పరిధిలో గత నాలుగైదు రోజులుగా రంగు మారిన నీరు సరఫరా అవుతున్నాయని అద్దంకి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మన్నం త్రిమూర్తులు ఆరోపించారు. కనీసం వాడుకోవడానికి కూడా వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. వ్యాధులుప్రబలే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి మురుగు, రంగు మారిన నీరు సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.


చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రేషన్ డీలర్లు

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

పర్చూరు, ఆగస్టు 15 : రేషన్ దుకాణదారులకు సముచిత స్థానం కల్పించే విధంగా రేషన్ దుకాణాల వద్దనే ప్రజా పంపిణీ జరిపించే విధంగా ప్రజా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రేషన్ దుకాణదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం పర్చూరు బొమ్మల సెంటర్‌లో రేషన్ డీలర్లు చంద్రబాబు, పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కన్నెర్ల కిష్టకిషోర్, రాఘవయ్య, పవన్, నవత, బోగాది నాగేశ్వరరావు, వెంకట్రావు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే, ఎంపీ సమక్షంలో టీడీపీలో చేరిన కార్పొరేటర్లు

టీడీపీలో చేరిన మరో ఇద్దరు వైసీపీ కార్పొరేటర్లు

ఒంగోలు(కార్పొరేషన్), ఆగస్టు 15: వైసీపీకి చెందిన మరో ఇద్దరు కార్పొరేటర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం ఒంగోలు కార్పొరేషన్ కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇప్పటికే 19 మంది టీడీపీలో చేరగా, గురువారం చింతపల్లి గోపి, పసుపులేటి విజయలక్ష్మి భర్త పసుపులేటి శ్రీనివాసరావు చేరారు. దీంతో వైసీపీ నుంచి వచ్చిన వారి సంఖ్య 21కి పెరగ్గా, టీడీపీ కార్పొరేటర్లు ఆరుగురు, జనసేనకు ఒక కార్పొరేటర్లు ఉన్నారు. దీంతో తెలుగుదేశం కూటమి కార్పొరేటర్ల సంఖ్య 28 కాగా, ఎంపీ మాగుంట, ఎమ్మెల్యేలు దామచర్ల, బీఎన్‌లు కో ఆప్షన్ సభ్యులుగా ఉండటంతో ప్రస్తుతం టీడీపీ బలం 31కు పెరిగింది.

ఘనంగా లాల్‌జాన్‌బాషా వర్ధంతి

టీడీపీ సీనియర్ నాయకుడు లాల్‌జాన్‌బాషా వర్ధంతిని ఒంగోలులోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్‌బాషా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాజీ మునిసిపల్ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జి షేక్ కపిల్‌బాషా, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ప్రగతి!

నాలుగు ప్రధానాంశాలతో 15శాతం వృద్ధి లక్ష్యం

పేదరిక నిర్మూలన కోసం సీఎం ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు

మాదకద్రవ్యాల బెడద నుంచి యువతకు విముక్తి

స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి స్వామి

త్వరలో వెలిగొండ తొలిదశ..

సెప్టెంబరు ఆఖరుకు గుండ్లకమ్మ గేట్లు పూర్తి

పేదల ఆకలి తీర్చేలా అన్న క్యాంటీన్లు


పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న మంత్రి డోలా

జిల్లావ్యాప్తంగా భారత 78వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, వివిధ సంస్థల ప్రాంగాణాలలో రెపరెపలాడాయి. జిల్లాకేంద్రమైన ఒంగోలులోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ప్రభుత్వ అధికారిక కార్యక్రమం కనులపండువగా సాగింది. జిల్లా మంత్రి స్వామి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించారు. జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అలాగే జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామని తెలిపారు. ప్రంద్రాగస్టు వేడుకల సందర్భంగా పాఠశాల విద్యార్థుల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ ఉద్యోగులకు స్వామి ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఒంగోలు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : పేదరిక నిర్మూలన, మౌలిక సౌకర్యాల అభివృద్ధి, వనరుల సమర్థ నిర్వహణ, ఈజ్ ఆఫ్ లివింగ్ అనే నాలుగు ప్రధానాంశాలను తీసుకొని 15శాతం వృద్ధి లక్ష్యంగా జిల్లా ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి వెల్లడించారు. సమర్థవంతమైన పాలనను ప్రజలకు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పలు ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. అలాగే దేశ ప్రజలను మాదకద్రవ్యాల బారి నుంచి కాపాడేందుకు యువత ఉద్యమించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిపుచ్చుకొని జిల్లాలోని ప్రతి పౌరుడు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. బారత 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం జాతీయ పతాకాన్ని మంత్రి డాక్టర్ స్వామి ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి డాక్టర్ స్వామి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతుందన్న స్వామి కేంద్రప్రభుత్వం కూడా జిల్లాను వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్యాకేజీ కింద ఏటా రూ.50 కోట్లు మంజూరు చేయనుందన్నారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేలా గత వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దుతోపాటు పాసుపుస్తకాలపై వ్యక్తుల చిత్రాల ముద్రణ విధానాన్ని తొలగించి రాజముద్రతతో పుస్తకాల పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వకాలంలో జరిగిన భూస్కాంల నిగ్గుతెలుస్తామని మంత్రి డాక్టర్ స్వామి ప్రకటించారు. భూముల సర్వే రికార్డుల నమోదులో జరిగిన అక్రమాలు, అవకతవకలపై చర్యలు తీసుకుంటామన్నారు.

వ్యవసాయ రంగానికి పెద్దపీట

వ్యవసాయ అనుబంధ రంగాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్న మంత్రి స్వామి కౌలు రైతుల పెరుగుదలను గుర్తించామన్నారు. జిల్లాలో 45వేల మందికి సాగు ధ్రువీకరణ పత్రాలు అందజేత లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఉద్యాన, బిందుసేద్యం పెంపు లక్ష్యంలో భాగంగా జిల్లాలో రూ.343 కోట్లతో 30వేల హెక్టార్లలో బిందుసేద్యం, రూ.7.79 కోట్లతో ఉద్యాన విస్తరణ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో వచ్చేనెల 1 నుంచి పశుగణన సర్వే చేయనున్నట్లు, అలాగే పశువుల షెడ్ల నిర్మాణాలకు రాయితీ భారీగా ఇవ్వనున్నట్లు చెప్పారు. సముద్రవేట నిషేదకాల భృతిని రూ.20వేలకు పెంపుతో పాటు ఆక్వా, అనుబంధ పరిశ్రమల అభివృద్ధి, ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు. వివిధవర్గాల ప్రజలకు సామాజిక పెన్షన్లు, మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీటను తమ ప్రభుత్వం వేస్తున్నదని మంత్రి స్వామి తెలిపారు. జిల్లాలోని అన్ని వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్న మంత్రి స్వామి విస్తృతంగా శిక్షణల ద్వారా ఉపాధి కల్పనా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

త్వరలో వెలిగొండ తొలిదశ

జిల్లాకు మంజూరైన స్కిల్ కాలేజీని ఒంగోలులోని ఐటీఐ కళాశాలలో త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు లక్ష్యంగా ఆస్పత్రులలో సౌకర్యాల మెరుగుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, మార్కాపురంలోని రూ.475 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం పురోగతిలో ఉందన్నారు. హామీ ఇచ్చిన మేరకు మెగా డీఎస్సీలో భాగంగా జిల్లాలో 629 ఉపాధ్యాయ పోస్టులు త్వరలో భర్తీ చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ పేరుతో పౌష్టికాహారంతో కూడిన మంచి మధ్యాహ్న భోజనాన్ని 2.06లక్షల మందికి అందించనున్నట్లు చెప్పారు. తల్లికి వందనం పథకాన్ని త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. ఉచిత ఇసుక విధానంతో అన్నివర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని కూలీలకు పనుల కల్పనతోపాటు నియోజకవర్గానికి రూ.15 కోట్ల వంతున మౌలిక రంగాల అభివృద్ధిపై చర్యలు తీసుకుంటామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్న డాక్టర్ స్వామి ఈ ఏడాది ఎనిమిది నెలల కాలానికి రూ.199 కోట్ల కేటాయింపు చేశామని, త్వరలో తొలిదశ పూర్తిచేస్తుందన్నారు. అలాగే గత ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యంతో కొట్టుకుపోయిన గుండ్లకమ్మ గేట్లు, స్పిల్‌వే మరమ్మతుల పనులు, సెప్టెంబరు ఆఖరులోగా పూర్తిచేసి నీరు అందిస్తామని స్పష్టం చేశారు.

నిరుపేదల ఆకలి తీరుస్తాం

అలాగే తాగునీటి విద్యుత్, రోడ్లు, జాతీయ రహదారుల అభివృద్ధి, రైల్వేలైన్ పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి పనిచేస్తుందన్నారు. నిరుపేదల ఆకలిని తీర్చేందుకు గతంలో టీడీపీ ప్రభుత్వం పెట్టిన అన్న క్యాంటీన్‌ల 2019లో వచ్చిన ప్రభుత్వం మూసి వేసిందని తిరిగి వాటిని పునరుద్ధరిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని వివిధ పట్టణలలో ఎనిమిది క్యాంటీన్‌ల పునరుద్ధరణకు రూ.54.30 లక్షలతో పనులు చేశారని శుక్రవారం ఒంగోలులో నాలుగు, చీమకుర్తిలో ఒకటి తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి స్వామి వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకోగా, వివిధ పాఠశాలల చిన్నారులు ప్రదర్శించిన దేశభక్తితో కూడిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ చూపిన 368 మందికి, అలాగే డీజీపీ పతకాలు పొందిన మరో 31మంది పోలీసులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఎఆర్.దామోదర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రూ.1.54 కోట్ల రుణాలు అందజేసిన మంత్రి

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో 1,342 డ్వాక్రా సంఘాలకు రూ.1.13 కోట్లు, స్త్రీనిధి కింద 5,111 మందికి రూ. 41.30 లక్షలను మంత్రి స్వామి అందజేశారు. డీఆర్‌డీఏ, మెప్మా ద్వారా వివిధ పథకాల కింద ఈ రుణాలను అందజేశారు.

స్వాతంత్ర్య సమరయోధుల వారసులకు సత్కారం

కాగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల వారసులను మంత్రి డాక్టర్ స్వామి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సత్కరించారు. టంగుటూరి ప్రకాశంపంతులు ముని మనవడు సంతోష్‌కుమార్ గంగవరపు సుబ్బారావు, దాసరి నాగసులోచన, కరవది వెంకటేశ్వర్లు కుమార్తె కే.సుబ్బలక్ష్మీలను సత్కరించారు. ఆర్మీలో విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ చేసిన వివిధ హోదాల్లో ఉద్యోగులను మంత్రి స్వామి సత్కరించారు.

ఆకలి తీరే ఆనందఘడియలు

నేటి నుంచి తిరిగి తెరుచుకోనున్న 'అన్న క్యాంటీన్'లు

టీడీపీ కూటమి ఆధ్వర్యంలో పునఃప్రారంభం

రూ. 5కే అల్పాహారం, భోజనం

మొదటగా జిల్లాలో ఐదు ప్రాంతాల్లో అమలు

ఒంగోలు(కార్పొరేషన్), ఆగస్టు 15: రాష్ట్రంలో పేదల ఆకలి తీరే మంచి రోజులు మళ్లీ వచ్చేశాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా అమలుచేసిన అన్న క్యాంటిన్లు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కడుపుకొట్టింది. కక్షపూరితంగా మూసివేసింది. కాగా 2024 ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం అన్న క్యాంటిన్‌లకు ప్రాధాన్యత ఇచ్చింది. అందులోభాగంగా తొలిదశలో 100 క్యాంటిన్లు మొదలుపెట్టనుండగా, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుడివాడలో లాంఛనంగా ప్రారంభించారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన 99 క్యాంటిన్లు మంత్రులు, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, శుక్రవారం ప్రారంభించనున్నారు.

ఇప్పటికే జిల్లాలోని కనిగిరిలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి ఆధ్వర్యంలో రెండేళ్ల నుంచి పేదలకు అన్నం పెడుతుండగా, గత రెండు నెలలుగా ఒంగోలులో నాలుగు చోట్ల ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో ఉచితంగా భోజనం వడ్డిస్తున్నారు. అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారకంగా 100 క్యాంటిన్లు ప్రారంభిస్తుండగా, మొదటగా జిల్లాలో ఐదు ప్రాంతాల్లో నేటి నుంచి తిరిగి తెరుచుకోనున్నాయి. ఒంగోలు నగరంలో నాలుగు ప్రాం తాల్లో, చీమకుర్తిలో ఒక అన్న క్యాంటిన్‌లో నేటి నుంచి మూడు పూటలా పేదల ఆకలి తీరనుంది. క్యాంటిన్ నిర్వహణ, ఆహారం సరఫరా బాధ్యతను హరే కృష్ణ మూవ్‌మెంట్‌కు ప్రభుత్వం అప్పగించారు.

ఐదేళ్ళ తర్వాత 'అన్న క్యాంటీన్లతో ఆనందం'


చీమకుర్తి పట్టణంలో సిద్ధమైన అన్న క్యాంటీన్

గ్రామీణ ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం, అదేవిధంగా ఆసుపత్రిలలో రోగుల పర్యవేక్షణ కోసం ఇక్కడే ఉండేవారికి, చాలీచాలని కూలీతో రోజంతా పనిచేసే కార్మికులకు ఈ పథకం వరంగా భావిస్తున్నారు. ప్రస్తుతం నగరంలోని పలు హోటళ్లలో రెండు ఇడ్లీ రూ.20 వరకు ఉండగా దోశ రూ.10 నుంచి 25 వరకు పూరీ, పొంగల్ ఇలా ఏది తినాలన్నా రూ.25కు తక్కువ ధరలో లభించే పరిస్థితి లేదు. ఇకపోతే మధ్యాహ్నం వేళలో భోజనం చేయాలంటే కనీసం రూ.100 నుంచి రూ.120 వరకు చెల్లించాల్సిందే. కాదంటే మినీ మీల్స్‌తో సరిపెట్టుకుందామనుకునే వారు కనీసం రూ.60 చెల్లించకుండా కడుపు నిండే పరిస్థితి లేదు. ఏ రోజుకారోజు కూలీ చేసేవారికి టీ, టిఫిన్, భోజనంతో సాయంత్రం అయ్యేసరికి రూ.200పైనే ఖర్చవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అన్నక్యాంటిన్లు పునరుద్ధరించడంతో పేద, బడుగు వర్గాల వారికి ఆకలి కష్టాలు తీర్చనుందని పలువురు వెల్లడిస్తున్నారు. మొత్తంగా బడుగు, బలహీన వర్గాలకు అన్న క్యాంటిన్లు ఓ వరం కానున్నాయి.

రూ. 5లకే అల్పాహారం, భోజనం

2014 ఎన్నికల ముందు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పేదల ఆకలి కష్టాలను దగ్గరగా చూశారు. ఆ సమయంలో అధికారంలోకి రాగానే పేదవారికి అతి తక్కువ ధరకే భోజనం పెడతామని హామీలు ఇచ్చారు. అందులోభాగంగానే 2014 సెప్టెంబరులో అన్న క్యాంటిన్లకు శ్రీకారం పలికారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో పేదలు ఆకలితో పస్తులుండే రోజులు పోయాయి. ప్రతి పేదవాడు సంతోషంగా జీవించారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చి వాటిని తొలగించి, భవనాలను సచివాలయాలుగా, ప్రభుత్వ కార్యాలయాలుగా మార్చేసింది. కాగా 2024లో తిరిగి టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గతంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటిన్ల భవనాల్లోనే తిరిగి ప్రారంభించనున్నారు. రూ.5కే 450 గ్రాముల అన్నం, పప్పు/సాంబార్, కూర, అవసరాన్ని బట్టి పెరుగు, ఊరగాయ పచ్చడి ఇవ్వనున్నారు. టిఫిన్‌గా రూ.5కు 3, రూ.5కు ఇడ్లీ/పూరి పెట్టనున్నారు.

జిల్లాలో ఐదు ప్రాంతాల్లో..

టీడీపీ కూటమి ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు ఈ పథకం పునరుద్ధరించనుంది. మొదటగా జిల్లాకేంద్రమైన ఒంగోలులో నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నారు. పాత రిమ్స్ ఆసుపత్రి ఆవరణ, కర్నూలు రోడ్ పవర్ ఆఫీస్ ముందు, ఊరచెరువులోని దామోదర సంజీవయ్య కూరగాయల మార్కెట్‌లో, కొత్తపట్నం బస్టాండ్ వద్ద రైతుబజార్, అన్న క్యాంటిన్లు అందుబాటులోకి వచ్చేశాయి. వీటిని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ టీడీపీ కూటమి శ్రేణులతో కలిసి లాంఛనంగా ప్రారంభించనున్నారు. అదేవిధంగా చీమకుర్తిలో తహసీల్దారు కార్యాలయం వెనుక మరొకటి ఏర్పాటు చేశారు.

పోలీసులకు పతకాల ప్రదానం

ఒంగోలు(క్రైం), ఆగస్టు 15: స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని గురువారం స్థానిక పేరేడ్ మైదానంలో జిల్లాలో పనిచేసిన పోలీసులకు పలు పతకాలను మంత్రి స్వామి అందజేశారు. 2021లో డీజీ కమాండేషన్ డెస్క్‌లో అప్పట్లో డీఎస్పీగా పనిచేసిన బి.మరియదాసు, మరో 23 మంది కానిస్టేబుళ్ళు, హెడ్ కానిస్టేబుళ్ళు, ఏఎస్సైలు ఈ పతకాలను అందుకున్నారు. 2024లో పోలీసు ఉత్తమ సేవ పతకానికి ఎంపికైన ఏఎస్సై బి.సత్యశ్రీనివాస్, ఏఆర్ హెడ్ కానిస్టే బుల్ షేక్.మహబుబ్‌జానీ, ఏఎస్సై కె.శ్రీనివాసరావు, ఏఆర్ఎస్సైలు ఎస్.రాఘవరావు, సీహెచ్.నాగేశ్వరరావు, ఏఎస్సై బి.వెంకటేశ్వర్లు మంత్రి చేతులు మీదుగా పురస్కారాలను అందుకున్నారు.అదేవిధంగా ఈ ఏడాది ప్రభుత్వం తరుపున ఇచ్చిన పుర స్కారాలు అందుకున్న 60 మంది పోలీసు అధికా రులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. అలాగే పొదిలి సీఐ మల్లికార్జున్ ప్రశంసాపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ దామోదర్ పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

కురిచేడు, ఆగస్టు 15: కురిచేడులో స్వాతంత్ర్య దినోత్సవం రోజున అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరిని ఎస్ఐ శ్రీకాంత్ అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 40 క్వార్టర్ బాటిళ్ళు, 51 బీరు బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శీనారెడ్డి అవినీతి, అక్రమాల నిగ్గుతేల్చాలి

డీసీసీబీ మాజీ ఛైర్మన్ మోహన్ డిమాండ్

బీజేపీ రాష్ట్ర కార్యాలయ గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు

చర్యలు కోరుతూ కేంద్ర, రాష్ట్ర మంత్రులకు పంపిన పురందేశ్వరి


పురందేశ్వరికి వినతిప్రతం ఇస్తున్న ఈదర మోహన్

ఒంగోలు, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో డ్వామా పీడీగా కే.శీనారెడ్డి పనిచేసిన కాలంలో ఆ సంస్థలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని పీడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ ఈదర మోహన్ ఆరోపించారు కేంద్రం నుంచి వచ్చిన ఉపాధి నిధులను నిబంధనలకు విరుద్ధంగా వ్యయం చేయడం, క్షేత్రస్థాయిలో వైసీపీ నాయకులు, డ్వామా సిబ్బంది పంచుకు తిన్న వారిపై చర్యలు తీసుకోలేదన్నారు. తద్వారా శీనారెడ్డి భారీగా లబ్ధిపొందాడని, ఆయన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గురువారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో కొత్తగా ప్రారంభించిన రాష్ట్రస్థాయి వినతుల స్వీకరణ కార్యక్రమంలో తొలిగా శీనారెడ్డిపై ఫిర్యాదును ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరికి అందజేశారు. శీనారెడ్డి 2019-24 మధ్య నాలుగున్నరేళ్లు డ్వామా పీడీగా పనిచేయగా ఆ కాలంలో దాదాపు రూ.350 కోట్లకుపైగా ఉపాధి నిధులు స్వాహా జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ మేరకు సోషల్ ఆడిట్ బృందాలు గుర్తించినా బాధ్యులపై చర్యలు తీసుకోకుండా మండల స్థాయి ప్రజావేదికల్లో అక్రమార్కులకు అనుకూలంగా పీడీ వ్యవహరించారని ఆరోపించారు. అనంతరం వ్యక్తిగత విచారణలోనూ అక్రమార్కులకు అండగా నిలవడం ద్వారా శీనారెడ్డి భారీగా లబ్ధిపొందారన్నారు. జగనన్న కాలనీల్లో రూ.150 కోట్లతో పనులు చేసినట్లు చూపుతుండగా అందులోనూ భారీగా అవినీతి జరిగిందన్నారు. అవినీతిపరులకు శీనారెడ్డి అనుకూలంగా వ్యవహరించి లబ్ధి పొందాడన్నారు ఇక ఉద్యోగులు, సిబ్బంది నియామకాలలో భారీగా వసూళ్లతో పాటు తన వాహనాలకు కూడా నిబంధనలకు విరుద్ధంగా నిధులు డ్రా చేశాడని, శీనారెడ్డి అవినీతి, అక్రమాలపై విచారణ చేయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

ప్రజాప్రతినిధులకు కలెక్టర్ 'ఎట్ హోమ్'

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థాని క కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం కలెక్టర్ అమీమ్ అన్సారియా ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమశాఖ మంత్రి స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్.విజయకుమార్, కందుల నారాయణరెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, వైపాలెం ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు, మేయర్ గంగాడ సుజాత, కలెక్టర్ భర్త మార్క్‌ఫెడ్ ఎండీ మునజీర్‌జిలానీ, ఎస్పీ దామోదర్, జేసీ గోపాలకృష్ణ, ఏఎస్పీలు నాగేశ్వరరావు, అశోక్‌బాబు, శ్రీధర్‌బాబు, డీఆర్వో విశ్వేశ్వరరావు, పలుశాఖల అధికారులు విచ్చేశారు. అతిథులును కలెక్టర్ మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

మువ్వన్నెల రెపరెపలు

- ఉల్లాసంగా..ఉత్సాహంగా స్వాతంత్ర్య వేడుకలు
- ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో కార్యక్రమాలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



అద్దంకిలోని కోర్టుభవనాల సముదాయంలో జెండా వందనం చేస్తున్న సీనియర్ సివిల్ న్యాయాధికారి
150 అడుగుల త్రివర్ణపతాకంతో విద్యార్థుల ర్యాలీ

అద్దంకి, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దిన వేడుకలను ఉల్లాసంగా..ఉత్సాహంగా నిర్వహించారు. అద్దంకి పట్టణంలోని కోర్టు భవనాల సముదాయంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి నాగవెంకటలక్ష్మీ జెండా వందనం చేశారు. జూనియర్ సివిల్ న్యాయాధికారి సీత, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావి హజరత్తయ్య, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీచరణ్, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ ఎస్తేరమ్మ, కమిషనర్ సత్యనారాయణ, కౌన్సిలర్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అవిశన జ్యోతి, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వద్ద ఎస్ఎంసీ చైర్మన్‌లు, ప్రిన్సిపాల్స్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. చైతన్య స్కూల్ విద్యార్థులు 150 అడుగుల జాతీయ జెండాతో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.

చీరాల, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దిన సంబరాలు అంబరాన్నంటాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్కూళ్లు, కాలేజీలవద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ చక్రవర్తి, టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు స్వాతంత్ర్య సాధన కోసం అసువులుబాసిన అమరులను కీర్తించారు. వారి స్ఫూర్తితో ఆశయ సాధనకు పాటుపడదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కొండయ్య మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వేటపాలెం ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. పలు చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పాఠశాలలు, పంచాయితీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి, మిఠాయిలు పంచారు.

చీరాలటౌన్ : చీరాల పట్టణ, గ్రామీణ ప్రాంత కార్యాలయాలలో గురువారం ఘనంగా పంద్రాగస్టు వేడుకలు జరిగాయి. తహసీల్దార్ గోపీకృష్ణ జెండా ఆవిష్కరించారు.

బల్లికురవ : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ శ్రీలక్ష్మీ, తహసీల్దార్ రవికుమార్, ఎస్ఐ జీవీ చౌదరి, ఎంఈవో రమేష్ వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, కాలేజీల్లో జెండావందనం చేశారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

పంగులూరు : ఎంపీపీ తేళ్ల నాగమ్మ, తహసీల్దార్ నాగరాజారావు, సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషారాణి జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాలల్లో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి. రామాంజనేయులు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఏఈ రామ్‌కుమార్, ఎంఈవో వీరాంజనేయులు, రమేష్, వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

సంతమాగులూరు : ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.

పర్చూరు, ఆగస్టు 15 : స్వాతంత్ర వేడుకలను పండుగలా నిర్వహించారు. కోర్టు భవనాల సముదాయంలో జూనియర్ సివిల్ న్యాయాధికారి బీ శాంతి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమణి, సీనియర్ న్యాయవాదులు కొల్లా నరేంద్రకుమార్, రావి సత్యన్నారాయణ, సురేంద్రబాబు, సాల్మన్, గోవిందరాజు పాల్గొన్నారు. తహసీల్దార్ పి.బ్రహ్మయ్య ఎంపీడీవో వి.ప్రత్యుమ్నకుమార్, ఎంఈవో వి.వెంకట్రామయ్య, ఎస్ సురేష్‌రెడ్డి వారి కార్యాలయాల్లో జాతీయ జెండాకు వందనం చేశారు. పలు స్కూళ్లలో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు.

మార్టూరు : స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఏలూరి క్యాంపు కార్యాలయంలో టీడీపీ నాయకులు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఎంపీపీ భూక్యా శాంతిబాయి, సర్పంచ్ సుమితాబాయి, ఏఎస్ఐ సైదా, తహసీల్దార్ టీ. ప్రశాంతి, ఎంఈవో వస్రాంనాయక్, ఏవో కిరణ్ కుమార్ జెండా వందనం చేశారు. జడ్పీ హైస్కూల్‌లో జెండా ఆవిష్కరణ అనంతరం టెన్త్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు అందె నాగ భద్రేశ్వరరావు, అమృతవల్లి దంపతులతో పాటు పలువురు దాతలు నగదు బహుమతిని అందజేశారు. ఇసుకదర్శి హైస్కూల్లో విశ్రాంత ఎంఈవో పిచ్చయ్యశర్మను ఘనంగా సత్కరించారు. తండ్రి సూర్యనారాయణ జ్ఞాపకార్థం ప్రతిభగల విద్యార్థులకు రూ.10వేల నగదు బహుమతులను పిచ్చయ్య అందచేశారు.



చీరాలలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ గోపీకృష్ణ



సంతమాగులూరులో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్

యద్దనపూడి మండలంలో స్వాతంత్ర్య వేడుకలను తహసీల్దార్ రవికుమార్, సీహెచ్‌వో ప్రసాద్, ఏపీఎం రమేష్ నిర్వహించారు.

చినగంజాం : పంద్రాగస్టు వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు.తహసీల్దార్ జి.ప్రభాకరరావు, ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ పి.ప్రకాష్, విద్యుత్ జేఈ భీమానాయక్, పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.విజయభాస్కరరావు జెండా వందనం చేశారు. అలాగే బీజేపీ నాయకులు రేపాక మంగతయారు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్‌కుమార్, సర్పంచ్‌లు జెండాను ఆవిష్కరించారు. రాజుబంగారుపాలెం జడ్పీ పాఠశాలలో టెన్త్‌లో మంచి మార్కులు సాధించి విద్యార్థులకు హెచ్‌ఎం ఖాలీ షావలి, రిటైర్డ్ ఉపాధ్యాయులు పి.పద్మనాభం, అంగన్‌వాడీ కార్యకర్త యానాదమ్మ నగదు బహుమతులు అందజేశారు.

ఇంకొల్లు : నివేదిత హైస్కూల్‌లో చీరాల సివిల్ కోర్టు న్యాయాధికారి రెహాన్, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ సురేష్, పావులూరు పాఠశాలలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకట్రావు, టీడీపీ కార్యాలయంలో నాయకులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



పర్చూరు కోర్టు ప్రాంగణంలో జెండా వందనం చేస్తున్న న్యాయాధికారి శాంతి, చీరాల సెయింట్ ఆన్స్‌లో, ఇంకొల్లులో జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు, ఏలూరి క్యాంప్ ఆఫీస్‌లో



అన్నం వడ్డిస్తున్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు

మహనీయురాలు డొక్కా సీతమ్మ

అన్నదానం ప్రారంభంలో జనసేన పార్టీ నాయకులు

పర్చూరు, ఆగస్టు 15 : నిరుపేదలకు పట్టెడు అన్నంపెట్టి ఆకలి బాధను తీర్చాలన్న సంకల్పంతో నిత్య అన్నదానం చేసిన డొక్కా సీతమ్మ మహోన్నతులు అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ కుమార్ అన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకుడు, ప్రవాసాంధ్రుడు మన్నెం శ్రీకాంత్ ఆర్థిక సాయంతో ప్రతి బుధవారం డొక్కా సీతమ్మ పేరుతో అన్నదానం నిర్వహించే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు, అధికార ప్రతినిధులు రాయపాటి అరుణ, కన్నా రజని, జిల్లా కార్యదర్శి శంకరశెట్టి చిరంజీవి, జనసేన పార్టీ కార్యకర్తలు సందీప్ తేజ, కఠారి సురేంద్రబాబు, రమేష్, మణి, ఆంజనేయులు, చంటి, బాలు పాల్గొన్నారు. అనంతరం దాత మన్నె శ్రీకాంత్ తండ్రి శివనాగేశ్వరరావును సన్మానించారు.

మంత్రి రవికుమార్‌ను కలిసిన అధికారులు

అద్దంకి, ఆగస్టు15: కొత్త గా బాధ్యతలు తీసుకున్న పలువురు పోలీస్ అధికారులు గురువారం చిలకలూరిపేట లో విద్యుత్ శాఖ మం త్రి గొట్టిపాటి రవి కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాంతిభ ద్రతల గురించి పోలీస్ అధికారులతో రవికుమార్ చర్చించారు. దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ, దర్శి సిఐ రామారావు, మేదరమెట్ల ఎస్సై రఫి, కొరిశపాడు ఎస్సై సురేష్, బల్లికురవ ఎస్సై జివి చౌదరి, చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బనాయుడు, చిలకలూరిపేట రూరల్ ఎస్సై అనిల్ రవికుమార్‌ను కలిశారు.

విద్యార్థులకు నగదు బహుమతుల అందజేత

అద్దంకిటౌన్, ఆగస్టు 15 : రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో పదివ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుతులను అందజేశారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కాకానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదివ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతిని మలాది శ్రీనివాసరావు సాయంతో అందజేసినట్లు క్లబ్ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు గురవయ్య, గంగాధరరావు, రోటరీ కార్యదర్శి మురళి సుధాకరరావు, శ్రీరామచంద్రమూర్తి, దివాకర్‌దత్తు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంటింటికీ జాతీయ జెండాల పంపిణీ



ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్న బాటిళ్లు

పర్చూరు, ఆగస్టు 15 : హర్ ఘర్ తిరంగాలో భాగంగా బీజేపీ నాయకులు గురువారం ఇంటింటికీ జాతీయ జెండాలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో మొక్కలను నాటే కార్యక్రమం నిర్వహించారు. జాతీయ జండాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి జాతీయభావాన్ని కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మర్రిపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కంచిబొట్ల శ్రీనివాస్, కార్యదర్శి తిరుమలశెట్టి శివరామకృష్ణ, ఎస్కే బాషా, గోపీ కృష్ణ, జ్యోతి రవికుమార్, అడపాల కృష్ణ, నరసింహశాస్త్రి పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

అద్దంకి, ఆగస్టు 15 : కారు, బైకు ఎదురెదురు ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు తాళ్లూరుకు చెందిన మణికంఠ గురువారం ఉదయం అద్దంకి నుంచి మరో ఇద్దరు స్నేహితులతో కలిసి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద దర్శి వైపు నుచి వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మణికంఠ తో పాటు మరో యువకుడుకి గాయాలయ్యాయి.

23 మద్యం బాటిళ్లు స్వాధీనం



ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్న బాటిళ్లు

అద్దంకి, ఆగస్టు 15 : అద్దంకి పట్టణంలో బెల్ట్‌షాపులలో మద్యం అమ్మకాలు చేస్తుండగా ఇద్దరి వద్ద నుండి 23 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఎస్సై సైమన్ తెలిపారు. స్వాతం త్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం డ్రై డే అయినప్పటికి బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు చేస్తుండగా సెబ్ అధికారులు దాడులు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని ఇందిరానగర్ లో బత్తుల రమేష్‌బాబు వద్ద 15 మద్యం బాటిళ్ళు, నంబూరిపాలెం లో షేక్ అన్వర్‌బాషా వద్ద 8 మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకొని, ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు సెబ్ ఎస్సై సైమన్ తెలిపారు.



కాటనకుంటకు చేరిన సాగర్ జలాలు

సాగర్ జలాలతో కళకళ

ఇంకొల్లు, ఆగస్టు 15 : సాగర్ కుడి కాలువకు నీరు విడుదలతో జలాలు ఇంకొల్లుకు చేరాయి. ఆ నీటితో చెరువులు, కుంటలు కళకళ లాడుతున్నాయి. ఇంకొల్లు - పర్చూరు రోడ్డులోని కాటనకుంటకు గురువారం సాగర్ జలాలు చేరాయి. కుంట నీటితో నిండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రేపు కేన్సర్ నిర్ధారణ శిబిరం

ఇంకొల్లు, ఆగస్టు 15 : ఇంకొల్లు రోటరీ భవనంలో కరి వారి వెల్‌ఫేర్ సంఘం ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ వైద్యుల పర్యవేక్షణలో కేన్సర్ నిర్ధారణ శిబిరం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం జరుగుతోందని ఇంకొల్లు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దాతల సహకారాన్ని వినియోగించుకోవాలి



విద్యార్థినులకు నగదును అందజేస్తున్న దాత శంకర్

పర్చూరు, ఆగస్టు 15 : దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశాంత ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణంశెట్టి పార్వతి అన్నారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులకు 1986 -87 వైఆర్ హైస్కూల్ పూర్వవిద్యార్థుల సంఘం ప్రతినిధి లగడపాటి శంకర్ ఆధ్వర్యంలో పోత్సాహక నగదు అందజేశారు. ఈసందర్భంగా స్థానిక బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ క్రిష్ణంశెట్టి రమేష్ బాబు మాట్లాడుతూ నిరుపేదల విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈకార్యక్రమంలో రొటేరియన్ గడ్డిపాటి శ్రీనివాసరావు, కొల్లా రాజేశ్వరరావు, కాసా అశోక్‌బాబు, తులసి శివనాగేశ్వరరావు, కోటా హరిప్రసాద్, చింతా రఘు, హెచ్‌ఎం అవని, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పర్చూరు మండలం నూతలపాడులోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ప్రజా కూటమి తెలుగుదేశం, జనసేన ఆధ్వర్యంలో ఉచితంగా నోట్‌పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో విన్నకోట సతీష్, విన్నకోట అజేయ్, బాజీమామ, రామ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు అద్దంకిలో అన్న క్యాంటీన్ ప్రారంభం

అద్దంకి, ఆగస్టు 15 : అద్దంకి పట్టణంలోని ఎస్ఎస్‌పీ కార్యాలయం వద్ద అన్న క్యాంటీన్‌ను శుక్రవారం ఉదయం 9 గంటలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభిస్తారని మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు.

కొండమంజులూరు విద్యార్థులకు బహుమతులు



మంత్రి, కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న సంధ్యారాణి

పంగులూరు, ఆగస్టు 15 : జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన కొండమంజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు సంధారాణి, పవన్ గోపీకృష్ణ, హితేంద్ర మంత్రి గొట్టిపాటి రవి కుమార్, కలెక్టర్ వెంకటరమణ చేతులమీదుగా ప్రోత్రాహక నగదు బహుమతి, ప్రశంసాపత్రాలను అందుకున్నారు. బాపట్లలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు బహుమతులను అందుకున్నారు. జీవ వైవిధ్య పరిరక్షణలో యువత పాత్ర అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ, క్విజ్ పోటీలలో ప్రథమ స్థానంలో ఈ విద్యార్థులు నిలిచారు. వారిని హెచ్‌ఎం అణిత, ఉపాధ్యాయులు అభినందించారు.



ఎడ్ల పందేల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

స్నేహపూర్వక పోటీతత్వం అవసరం

ఎమ్మెల్యే కొండయ్య

వేటపాలెం(చీరాల), ఆగస్టు 15 : అన్ని రంగాల్లోనూ స్నేహపూర్వక పోటీతత్వం అసరమని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా 216 జాతీయ రహదారి పక్కన రాజీవ్ స్వగృహ సమీపంలో గురువారం నిర్వహించిన పోలురాదా ఎడ్ల జూనియర్ విభాగ పరుగు పందేలను ఎమ్మెల్యే కొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్ల పందేలు గ్రామీణ క్రీడగా అందరికీ సుపరిచితమన్నారు. అలానే పోషకులకు ఆట విడుపుగా, ఉల్లాసంగా కూడా ఉంటుందన్నారు. పోటీలలో పాల్గొన్న ఎడ్లను కొట్టకుండా కేవలం మాలిమితో ముందుకు పరిగెత్తించాలన్నారు. అనంతరం పోటీల నిర్వాహకులు ఎమ్మెల్యే కొండయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహకులు, వివిధ గ్రామాల నుంచి హాజరైన పశుపోషకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో బాలికకు గాయాలు



గాయపడిన అలకనంద

అద్దంకి, ఆగస్టు 15 : విద్యుత్ షాక్‌తో బాలకకు గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. ఉలవపాడు మండలం తెట్టుకు చెందిన పేరం అలకనంద కుటుంబం గత ఐదారు సంవత్సరాలుగా కూలి పనులు చేసుకుంటూ అద్దంకి పట్టణంలోని రామ్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు. గురువారం ఇంట్లో విద్యుత్ వైర్లు తెగి ఉండటాన్ని అలకనంద గమనించకపోవడంతో తీగలు తగిలి గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు అలకనందను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

కారు విడిచి పరార్

బల్లికురవ, ఆగస్టు 15 : వారం రోజుల కిందట చీరాలలో విద్యార్థి హత్య కేసులో ఉన్న నిందితుడు అక్కడ నుంచి పోలీసులు వెంట పడడంతో బల్లికురవ మండలం ఉప్పుమాగులూరు వైపు వచ్చి పోలాల్లో కారును వదిలిపెట్టి పరారయ్యాడు. గురువారం ఉదయం ఉప్పుమాగులూరు గ్రామ సమీపంలోని సోమవరప్పాడు క్రాస్ రోడ్డు వద్ద ఉన్న పోలాల రోడ్డులో గుర్తు తెలియని కారు ఉందని గొర్రెల కాపరులు చెప్పడంతో గ్రామస్థులు పరిశీలించి పోలీసులకు సమాచారం అందించారు. రెండు రోజుల కిందట చీరాలలో హత్య కేసులో ఉన్న నిందితుడు పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో బల్లికురవ మండలంలోకి రావడంతో ఎస్ఐ జీవీ చౌదరి సిబ్బందితో కాపు కాసి వెంట పడడంతో ఉప్పుమాగులూరు వైపుకు వెళ్లి పోలాల రోడ్డులో పోలీసులకు కనిపంచకుండా కారును అక్కడ వదిలి వేసి పరారయ్యాడు. పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు.



మంత్రి రవికుమార్ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న అద్దంకి ఆర్ఐ రామారావు, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, చీరాల డ్రైనేజీ డీఈ సుబ్బారావు, ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస రెడ్డి, బల్లికురవ కానిస్టేబుల్ ఉదయ్‌కిరణ్, జిల్లా అధికారి భీమయ్య చేతులమీదగా అవార్డును అందుకుంటున్న మార్టూరు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

ఉద్యోగులకు అందజేసిన మంత్రి గొట్టిపాటి, కలెక్టర్ వెంకటమురళి

అద్దంకి, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా అద్దంకి కి చెందిన పలువురు అధికారులు ఉత్తమ అధికారులుగా బాపట్లలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. అద్దంకి టౌన్ సీఐ కృష్ణయ్య, తహసీల్దార్ కార్యాలయం ఆర్ఐ జేవీఎస్ రామారావు(శంకర్), మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

చీరాల : విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన పలువురికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం పలు శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉత్తమ సేవా పత్రాలను అందజేశారు. బాపట్లలో జరిగిన వేడుకల్లో చీరాల వన్‌టౌన్ ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి, డ్రైనేజీ శాఖలో పనిచేస్తున్న డీఈఈ సుబ్బారావులకు ప్రశంసాపత్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ జె.వెంకటమురళి అందజేశారు.

బల్లికురవ : బల్లికురవ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉదయ్‌కిరణ్‌ను ఉత్తమ కానిస్టేబుల్‌గా అధికారులు గుర్తించారు. గురువారం బాపట్ల జిల్లా కేంద్రంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా ఉదయ్ కిరణ్‌కు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్ డూడీ, ఎంపీ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఉదయ్‌కిరణ్‌ను పలువురు అభినందించారు.

పంగులూరు : పంగులూరు మండలం ముప్పవరం క్లస్టర్ వెలుగు సీసీగా పనిచేస్తున్న తుళ్లూరి శ్రీనివాసరావుకు ఉత్తమ సీసీ అవార్డ్ లభించింది. డీఆర్‌డీ పథకాలను లబ్ధిదారులకు అందించడంలో శ్రీనివాసరావు ఎంతగానో కృషి చేశారు. ప్రాజెక్ట్ డైరక్టర్ పిచ్చిరెడ్డి అవార్డును అందజేశారు. శ్రీనివాసరావును సహచర ఉద్యోగులు అభినందించారు.

మేదరమెట్ల విద్యుత్ ఏఈ షైలా శ్రీనివాసరావు సేవా ప్రశంసాపత్రాన్ని సీఎండీ రవిశుభాష్ ద్వారా అందుకున్నారు.

చినగంజాం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంఎన్‌వోగా పనిచేస్తున్న పమిడాల సుబ్బారావు ఉత్తమ అవార్డు అందుకున్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ జే.వెంకటమురళి సుబ్బారావుకు ఉత్తమ అవార్డును అందజేశారు. సుబ్బారావు పీహెచ్‌సీలో రోగులకు అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డు అందజేసినట్లు వైద్యాధికారి ఎస్.విజయబాస్కరావు తెలిపారు. ఉత్తమ అవార్డు అందుకున్న సుబ్బారావుకి వైద్యాధికారులు విజయబాస్కరరావు, పీసాయిశ్రీచరణ్ సిబ్బంది అభినందలు తెలిపారు.

చీరాల రేంజి బాపట్ల డివిజన్ కూకట్లపల్లి బీట్ ఆఫీసర్ కె.రమేష్ జిల్లా అటవీ శాఖ అధికారి ఎల్.భీమయ్య చేతుల మీదగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఉత్తమ వైద్యాధికారిగా యద్దనపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు శ్రీ హర్ష గురువారం బాపట్లలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు.


మంత్రి నారాయణ నుంచి అవార్డు అందుకుంటున్న విద్యాధరి (కందుకూరు సబ్ కలెక్టర్), లవన్న (డీఆర్‌వో)


మలోల (నెల్లూరు ఆర్డీవో), శీనానాయక్ (కావలి ఆర్డీవో), మధులత (ఆత్మకూరు ఆర్డీవో), బాపిరెడ్డి (నుడా వీసీ)


చిన్న ఓబులేష్ (స్పెషల్ కలెక్టర్), పద్మావతి (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్), కన్నమ నాయుడు (జడ్పీ సీఈవో), సాంబశివారెడ్డి (పీడీ డీఆర్‌డీఏ),


తిరుపతయ్య ఆడిట్ అధికారి , చందర్ (డీటీసీ), సురేష్ , నాగలక్ష్మి,


శ్రీరాములు, విజయ నిర్మల, రామ్మోహన్‌రావు, పద్మజకుమారి


హజరత్‌బాబు, విజయభాస్కర్, అశోక్ వర్ధన్, సతీష్‌కుమార్


వేణుగోపాల్, సుప్రియ, లక్ష్మీప్రసన్న, విజయకుమార్


కోటేశ్వరరావు , అరుణ్‌కుమార్, సాయి ప్రియంకా, ప్రవీణ్‌కుమార్,


సలాఉద్దీన్, సాయిశరణ్య, విష్ణుకుమార్, మస్తాన్‌బాబు


సందీప్, నవీన్‌కుమార్, శైలజా, సునీల్‌కుమార్


అరుణ్‌తేజ్, రాహుల్, నాగేంద్ర, మహేంద్ర


సాయి, ప్రదీప్, గోవర్ధన్, శ్రీకాంత్


పద్మావతి, వెంకటేశ్వర్లు, ఖాదర్‌హుసేన్, సుమంత్


రామారావు, భాన్‌కుమార్ (గిరిజన సంక్షేమం), చాణక్య, శ్రీహరి (ఏఎస్ఐ)


అచ్చుతమణి, సౌజన్య, చంద్రశేఖర్ (డీఎఫ్‌వో), శ్రీనివాసరావు


శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ, సుబ్బారావు, నాగేశ్వరమ్మ


శాంతి కపోతాలను ఎగరవేస్తూ..


డ్రోన్ ద్వారా జెండాను ఎగరవేస్తూ..


దుత్తలూరు సెంటర్‌లో భారీ జెండాతో విద్యార్థుల మానవహారం


కావలిలో వందడుగుల ఎత్తులో జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న టీడీపీ నేత బీద, ఎమ్మెల్యే కావ్య తదితరులు

- పట్టణాలు, గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి
- 38,330 మందికి కౌలురైతు కార్డులు
- రామాయపట్నం పోర్టు, ఫిషింగ్‌హార్బర్‌ల నిర్మాణంతో ఉపాధి
- ప్రజలనుద్దేశించి మంత్రి నారాయణ ప్రసంగం
- ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం

అవినీతి రహిత సమాజం కోసం

అకుంఠిత దీక్షతో..

నెల్లూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : 'ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ కోసం అనే పోర్టల్‌ను ప్రారంభించారు. గ్రామాలు, పట్టణాల సర్వతోముఖాభివృద్ధికి, అవినీతి రహిత సమాజాన్ని నెలకొల్పేందుకు అకుంఠిత దీక్షతో పని చేస్తోంది.' అంటూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఉద్ఘాటించారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం నెల్లూరులోని పోలీసు పరేడు మైదానంలో జరిగాయి. మంత్రి నారాయణ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. కలెక్టర్ ఓ ఆనంద్, ఎస్పీ జీ కృష్ణకాంత్‌లతో కలిసి పోలీసు గౌరవవందనాన్ని స్వీకరించారు. స్వేచ్ఛకు గుర్తుగా శాంతికపోతాలను గాలిలోకి ఎగురవేశారు. అనంతరం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతోపాటు భవిష్యత్ ప్రణాళికను కూడా ప్రజల ముందుంచారు.

● ఖరీఫ్ సీజన్లో 16,540 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేశారు. 38,330 మందికి కౌలు రైతు కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 23,200 మందికి అందజేశాం. 25,935 ఎకరాల్లో బిందు, తుంపర్ల సేద్య పరికరాలు అమర్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాం. 'సోమశిల'లో దెబ్బతిన్న అప్రాన్ పనులు 25 శాతం పూర్తయ్యాయి. ఆనం సంజీవరెడ్డి హైలెవల్ కెనాల్ ఫేజ్-2 కింద జిల్లాలో దుత్తలూరు, వింజమూరు, ఉదయగిరి, మర్రిపాడు మండలాల్లో 46,453 ఎకరాలకు నీరు అందించేందుకు రూ.649 కోట్లతో మొదలైన పనులు 35 శాతం పూర్తయ్యాయి. సోమశిల - కండలేరు వరద కాలువ వెడల్పు, లైనింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి.


● గుడ్లూరు మండలంలో 850 ఎకరాల్లో రూ.3700 కోట్లతో రామాయపట్నం పోర్టు నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఈ పోర్టు ద్వారా సుమారు 5 వేల మందికి ప్రత్యక్షంగా, మరో 15 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. పోర్టు ఆధారిత ఇతర పరిశ్రమల కూడలి స్థాపనకు 4150 ఎకరాల విస్తీర్ణంలో రూ.50 వేల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు స్థాపించి 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.



● బోగోలు మండలం జువ్వలదిన్నెలో రూ.288.86 కోట్లతో చేపట్టిన ఫిషింగ్ హార్బర్ పనులు పూర్తయితే 250 పడవలకు బెర్తింగ్ సదుపాయం ఉంటుంది. పరోక్షంగా 10 వేల మందికి లబ్ధి చేకూరుతుంది. జాతీయ కామధేను పశుక్షేత్రంలో 19 రకాల స్వదేశీ పశువుల అభివృద్ధి జరిగింది.

● ఏపీ టిడ్కో పథకం కింద జిల్లాలో 5712 మందికి ఇళ్లు కేటాయించే క్రమంలో ఇప్పటివరకూ 3345 మంది లబ్ధిదారులకు రూ.101.14 కోట్ల గృహరుణాలు మంజూరు అయ్యాయి.

● నెల్లూరు, కావలి, ఆత్మకూరు, కందుకూరు, బుచ్చిలలో ఐదు హ్యాండ్ వాష్ స్టేషన్లను ప్రజల కోసం ఏర్పాటు చేశాం.


నెల్లూరు : పోలీస్ కవాతు మైదానంలో త్రివర్ణపతాకాన్ని ఎగరవేసి వందనం చేస్తున్న మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు

● నెల్లూరులో ఏడు అన్న క్యాంటీన్లను పునఃనిర్మిస్తున్నాం. డా.ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా 51,607 మందికి వివిధ ఆసుపత్రులలో వైద్యం అందించి రూ.114.85 కోట్లు ఖర్చు చేశాం.

● ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. భూరికార్డుల భద్రత విషయంపై ప్రభుత్వం త్వరలో పటిష్ట నిర్ణయం తీసుకోబోతున్నది. పేదలకు న్యాయం చేకూరేలా త్వరలో ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ చట్టానికి సవరణలు చేయబోతున్నాం. జిల్లాలోని రీసర్వే జరిగిన 328 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రీసర్వేలో వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తాం. బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ ఫేజ్-4 కింద రూ.4.5 కోట్లతో 9 పనులు మంజూరయ్యాయి. ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయి.

● నెల్లూరులో విలీనమైన గ్రామాలకు తాగునీటి సరఫరాకు పైపులైన్లు ఏర్పాటుకు, కావలి, కందుకూరు, బుచ్చి, అల్లూరు మున్సిపాలిటీలలో తాగునీటి కోసం రూ.676 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులు జరుగుతున్నాయి. జిల్లాలో 4202 ఎకరాలు సేకరించి 29 పారిశ్రామిక వాడలుగా అభివృద్ధి చేసి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం అందుబాటులో ఉంచాం.


● డయల్ 112 ద్వారా 25,572 కాల్స్‌ను స్వీకరించి నిమిషాల వ్యవధిలోనే సమస్యలను పరిష్కరించాం. సైబర్ నేరాల ద్వారా బాధితులు పోగొట్టుకున్న నగదును రికవరీ చేసి సుమారు రూ.25 లక్షలను వారి ఖాతాలో జమ చేయించాం. 297 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని 14 కేసులు నమోదు చేశాం. జిల్లా వ్యాప్తంగా కీలక ప్రాంతాల్లో 12,184 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నాం" అంటూ మంత్రి నారాయణ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ వేడుకల్లో జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, జేసీ కే కార్తీక్, నెల్లూరు కమిషనర్ సూర్యతేజ, కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి, టీడీపీ నేతలు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.


అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరం



నెల్లూరు (సాంస్కృతికం) : 78వ భారత స్వాతంత్ర్యం వేడుకలు జిల్లావ్యాప్తంగా అంబరాన్ని తాకాయి. ఉదయం 7 గంటల నుంచి త్రివర్ణ పతాకాల ఆవిష్కరణ, దేశభక్తి గీతాలతో జెండా వందనం వంటి కార్యక్రమాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వానికి తొలి స్వాతంత్ర్య దినోత్సవ వేడుక కావడంతో పతాకావిష్కరణ ఉత్సవాలు ఏడాదిపాటు మదిలో నిలిచిపోయేలా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రైవేటు కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు తమ తమ ప్రాంతాలలో త్రివర్ణ పతాకాలను ఎగరవేసి వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు. నెల్లూరులోని పోలీస్ కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని చాటుతూ శకటాలు ప్రదర్శన జరిగింది. డీఆర్డీఏ వెలుగు రథం ప్రథమం, అటవీ శాఖ ద్వితీయం, మహిళా శిశు సంక్షేమ రథం తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. ఇక దేశభక్తిని చాటుతూ వివిధ విద్యాసంస్థలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.


వేడుకలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నేతలు


ఆకట్టుకున్న అటవీ శాఖ శకటం


విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం

వరములీయవే వరలక్ష్మీ!

నేడు వరలక్ష్మీ వ్రతం ● ఆలయాల్లో ఏర్పాట్లు



నెల్లూరు (సాంస్కృతికం) : భక్తితో వేడుకుంటే వరాలు ఇచ్చే తల్లి వరలక్ష్మి. వరలక్ష్మీ వ్రతం చేసుకునేందుకు ఏ నిష్టలు నియమాలు మడులు అవసరం లేదు. మంచి మనసు, భక్తి ఉంటే చాలు. శ్రావణ మాసం పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జిల్లావాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ మేరకు శుక్రవారం ఈ వ్రతాన్ని భక్తితో జరుపుకునేందుకు అవసరమైన పూజాసామగ్రిని ముందురోజే కొనుగోలు చేసుకున్నారు. దీంతో నెల్లూరులోని ప్రధాన కూడళ్లు, కావలి, కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి, బుచ్చిరెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో వాణిజ్య సముదాయాలు కిటకిటలాడాయి. మంగళకరమైన వరలక్ష్మీవ్రతాన్ని చేయడం వల్ల ఆమె కృపాకటాక్షం కలిగి ఐశ్వర్యం సిద్ధిస్తుంది. సత్‌సంతానం తోపాటు ధాన్యం, పశు, గుణం, జ్ఞానం తదితర సంపదలు చేకూరుతాయి. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా జిల్లాలోని దేవాలయాలు, మహాలక్ష్మి ఆలయాల్లో సామూహిక లక్షకుంకుమార్చనకు భారీ ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయ 5.57 నుంచి 8.14 గంటల వరకు, మధ్యాహ్నం 12.50 గంటలు వరలక్ష్మీ వ్రతానికి శుభ ముహూర్తాలుగా వేద పండితులు తెలిపారు.

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

వాడవాడలా త్రివర్ణ పతాకాల రెపరెపలు

● జాతీయ జెండాను ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు
● కావలిలో 100 అడుగుల జెండా చరిత్రలో శాశ్వతం

జిల్లాలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పాఠశాల కమిటీ చైర్మన్లు, పలు శాఖల అధికారులు వివిధ చోట్ల త్రివర్ణ పతాకాలను ఎగురవేసి జెండా వందనం చేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందచేశారు. పలుచోట్ల ర్యాలీలు నిర్వహించి, మానవహారాలు ఏర్పాటు చేశారు. నాయకులు స్ఫూర్తివంతమైన ప్రసంగాలు చేశారు. ఆ వివరాలు...


కావలిలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య, బీద రవిచంద్ర తదితరులు



కందుకూరులో జెండా ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, అల్లూరు : జెండా వందనం చేస్తున్న తహసీల్దారు లక్ష్మీనారాయణ తదితరులు


లింగసముద్రం : జాతీయ జెండా ఎగుర వేసిన ఎంపీపీ పెన్నా కృష్ణయ్య


వలేటివారిపాలెం : జెండా ఎగురవేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసింహం


బిట్రగుంట : జెండా వందనం చేస్తున్న తహసీల్దారు సురేష్‌బాబు



జలదంకి : జడ్పీ హైస్కూల్‌లో మొక్క నాటుతున్న టీడీపీ నాయకులు, కొండాపురం : జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ సుందరమ్మ తదితరులు


గుడ్లూరు : ఎంఈవో కార్యాలయం వద్ద మాట్లాడుతున్న ఎంపీపీ పులి రమేష్



కావలి టౌన్ : ఆర్డీవో కార్యాలయ వేడుకల్లో చిన్నారుల నృత్యప్రదర్శన

కావలి, ఆగస్టు15: ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ జెండా కావలి చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోతుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. పట్టణంలోని ట్రంకురోడ్డులో నిర్మించిన జాతీయ జెండా ఐకాన్‌ను గురువారం ఉదయం మానసిక దివ్యాంగులయిన పిల్లలతో ప్రారంభింప చేశారు. ముందుగా ఎమ్మెల్యే కావ్య, బీద రవిచంద్ర, కూటమి నేతలు ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుంచి విద్యార్థులతో ర్యాలీగా ఐకాన్ వద్దకు చేరుకున్నారు. సుమారు 10 వేలకు మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో బీద రవిచంద్ర, ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. మండుటెండలో ఒకరిద్దరు కళ్లతిరిగి పడిపోగా వారిని వెంటనే ఆసుపత్రికి పంపారు.

కావలిటౌన్ : ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఆర్డీవో శీనానాయక్ అధ్యక్షతన గురువారం జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. విఘ్నేశ్వర నృత్యకళా నిలయం నాట్యాచార్యులు ముత్తంశెట్టి ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.పురపాలక సంఘ కార్యాలయంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జీ. శ్రావణ్‌కుమార్, డీఈ సాయిరాం. టీపీవో బాబూరావు, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ జీ. భరత్‌కుమార్, టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఏరియా వైద్యశాలలో వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి జెండాను ఆవిష్కరించారు. జేబీ కళాశాల, విట్స్ ఇంజనీరింగ్ కళాశాలల్లో రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. డీబీఎస్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు జెండా ఆవిష్కరించారు. నలందా విద్యాసంస్థల ఛైర్మన్ ఎండీ మజహర్ గాయత్రినగర్‌లోని ప్రధాన పాఠశాలలో జరిగిన వేడుకల్లో జెండా ఆవిష్కరించారు.

కావలి రూరల్ : డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వెంకటరమణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎమ్పీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆలూరు కొండమ్మ, ఒకటవ, రెండవ పట్టణ, రూరల్ పోలీస్ స్టేషన్లల్లో సీఐలు ఫిరోజ్, కొండవీటి శ్రీనివాసరావు, కాటూరి శ్రీనివాసరావులు జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు అంబేడ్కర్, జమాల్ వలీ, గోపిచంద్, వెంకటేశ్వర్లు, బాలక్రిష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

లింగసముద్రం : మండలంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో గురువారం ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈవో-2 శివకుమార్, పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ శివ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎం బాజీబాబులు జాతీయ జెండాలు ఎగుర వేశారు. సచివాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఎస్ఎంసీ ఛైర్మెన్లు, సర్పంచులు జాతీయ జెండాలను ఎగుర వేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు చాక్లెట్లు, స్వీట్లు, అల్పాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టీ ప్రసాద్, ఎంపీడీవో కే శ్రీనివాసులు, టీడీపీ నాయకులు అడపా రంగయ్య, గాలంకి ప్రసాద్, మద్దెల రామారావు, ముప్పరాజు వెంకటేశ్వర్లు, సీహెచ్ బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా పలు పాఠశాలల్లో దాతలు ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.

వలేటివారిపాలెం : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పొనుగోటి మౌనిక, జడ్పీటీసీ సభ్యురాలు ఇంటూరి భారతి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అబ్దుల్‌అమీర్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో -2 మల్లికార్జునరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ బాలమహేంద్రనాయక్, విద్యుత్ స్టేషన్‌లో ఏఈ తాటికొండ మధుబాబు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం చినబాబు జెండాలు ఎగురవేశారు. టీడీపీ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఆయా కార్యాలయాల్లో బాధ్యులు మువ్వన్నెల జెండా ఎగురవేశారు.

అల్లూరు : అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం మువ్వన్నెల జెండా రెపరెలాడింది. తహసీల్దారు లక్ష్మీనారాయణ, ఎంపీడీవో జ్యోతి ఆధ్వర్యంలో ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ, సబ్‌రిజిస్ట్రారు లక్ష్మీ ప్రసన్న, నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనరు ఫణికుమార్ వారి వారి కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. డీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్‌లో కూడా వేడుకలు నిర్వహించారు.

● మాదిగలకు స్వాతంత్ర్యం రాలేదు : దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందేమోకానీ మాల,మాదిగలకు ఇంకా రాలేదని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు అన్నారు. అల్లూరు పాతబస్టాండు కూడలిలో జెండాను ఆవిష్కరించిన అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దానం మాల్యాద్రి, తాటిచెట్ల వెంకటేశ్వర్లు, కప్పల వెంకటేశ్వర్లు, కప్పల నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిట్రగుంట : బోగోలు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో గురువారం జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. తహసీల్దారు సురేష్‌బాబు, ఎంపీడీవో వెంకటసుబ్బారావు, ఎస్సై భోజ్య సిబ్బందితో జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ సైనికులకు సన్మానం, అమరవీరులకు నివాళులు అర్పించారు. పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జెండా ఎగురవేశారు.కాగా దగదర్తి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాల్లో జరిగిన వేడుకల్లో టీడీపీ సీనియర్ నేత మాలేపాటి సుధాకర్ నాయుడు, యువనేత మాలే పాటి భానుచందర్ నాయుడు పాల్గొన్నారు. దగదర్తి, కట్టుబడిపాలెం విద్యార్థులకు వారు సొంత నిధులతో ఐడీ కార్డులు పంపిణీ చేశారు. దగదర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మొక్కలు నాటారు.

జలదంకి : తహసీల్దారు హేమంత్‌కుమార్ తన కార్యాలయంలోనూ, మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జీ వెంకటరమణయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఆదిలక్ష్మి, మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవోలు శ్రీధర్, నాగేశ్వరరావులు తివర్ణపతాకాలను ఎగురవేశారు. బ్రాహ్మణక్రాక హైస్కూల్‌లో మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచు ఇండ్ల సుదాకర్‌లు ముఖ్యఅతిథిలుగా హాజరై తివర్ణపతాకాన్ని ఎగురవేశారు. జలదంకి జడ్పీపాఠశాలలో విద్యాకమిటీ ఛైర్మన్ మారుబోయిన సుందరయ్య జాతీయజెండాను ఎగురవేయగా టీడీపీ నాయకులు మదురెడ్డి, మాలకొండారెడ్డిలు ముఖ్యఅతిథులు పాల్గొన్నారు.జమ్మలపాలెంలోని శ్రీసాయిస్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో ఛైర్మన్ దశరదరామిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

కొండాపురం : తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుందరమ్మ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో బ్రహ్మయ్య, మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఎంఈవోలు రవికుమార్, ఆనందరావు, పోలీస్‌స్టేషన్‌వద్ద ఎస్ఐ మహేంద్ర జాతీయజెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల్లో స్థానిక ప్రజాప్రతినిదులు జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. విద్యార్థులకు స్వీట్లు, మిఠాయిలు పంచిపెట్టారు.

ఉలవపాడు : రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ లావణ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బాజీరెడ్డి, ఉలవపాడు పంచాయతీ కార్యాలయంలో సర్పంచి నాగలక్ష్మి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో హాజరై చూపరులను ఆకట్టుకున్నారు.

కందుకూరు : పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో స్వాతంత్ర దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పట్టణంలోని పలుచోట్ల జరిగిన వేడుకల్లో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత టీడీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఆయన ఏరియా ఆసుపత్రి, మున్సిపల్ కార్యాలయం, బీఆర్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఇక్బాల్, పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జాతీయ జెండాను ఆవిష్కరించారు. వాసవీ క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల స్కూల్‌లో రవ్వా శ్రీనివాసులు జెండా ఆవిష్కరించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ కంచర్ల రామయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కలిగిరి : స్థానిక జెడ్పీ హైస్కూల్,ఎంపీడీవో, తహసీల్దారు కార్యాలయాల్లో ఎంపీపీ మెట్టుకూరు శిరీష, ఏపీ స్టేట్ పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డిలు జెండా ఎగురవేశారు. కలిగిరి సచివాలయంలో కార్యదర్శి చెంచుక్రిష్ణయ్య జెండా ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దారు బాలకిషోర్, ఎంపీడీవో రంగసుబ్బరాయుడు, సర్పంచు రాగి దివ్య, టీడీపీ నేతలు బిజ్జం కృష్ణారెడ్డి, యల్లకరర సతీష్, చుండి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ స్వర్ణలత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజశేఖర్, ఎంఈవో కార్యాలయంలో ఎంపీపీ పులి రమేష్, గుడ్లూరు హైస్కూల్‌లో విద్యాకమిటీ ఛైర్మన్ రామిశెట్టి మహేంద్ర జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు గోవర్ధన్, హైస్కూల్ హెచ్‌ఎం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో ఆర్డీవో మధులత జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీధర్, వీఆర్వోలు పాల్గొన్నారు. జలవనరుల శాఖ కార్యాలయంలో ఈఈ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ వెంకటరమణమ్మ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో, వెలుగు కార్యాలయాల్లో ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జనసేన కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీధర్ జాతీయ జెండాను ఎగురవేశారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వేణుగోపాల్, పోలీసుస్టేషన్ ఆవరణలో సీఐ గంగాధరరావు జెండా ఎగురవేశారు. ఏబీసీడబ్ల్యూవో కార్యాలయంలో బీసీ సంక్షేమ సహాయ సంక్షేమాధికారి శ్రీదేవి, ఏఎస్‌డబ్ల్యూవో కార్యాలయంలో ఎస్సీ సంక్షేమ అధికారి బ్రహ్మానం దాచారి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎంఏవో కిషోర్, మార్కెటింగ్ యార్డు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఎక్సైజ్ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, అటవీశాఖ, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం, విద్యుత్ శాఖ కార్యాలయం, ఐకేపీ కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్, ట్రెజరరీ కార్యాలయాల్లో, సచివా లయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

చేజర్ల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో విజయలలిత, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రభాకర్, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రమణారావు, చేజర్ల పీహెచ్‌సీలో వైద్యురాలు మెహబత్, పీఏసీఎస్‌లో సొసైటీ అధ్యక్షుడు బూదళ్ల వీరరాఘవరెడ్డి, వ్యవసాయయశాఖ కార్యాలయంలో ఏవో శశిధర్, స్థానిక లుంబినీ విద్యాలయంలో కరస్పాండెంట్ రమేష్, చిత్తలూరు పీఎచ్‌సీలో సర్పంచి విజయమ్మ జెండా ఎగురవేశారు.

కలువాయి: కుల్లూరు సచివాలయంలో మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో సర్పంచు పెంచలమ్మ, నాయకులు చల్లా శ్రీనివాసులరెడ్డి, అల్లంపాటి వేణుగోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు. కలువాయి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 500 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అబ్బాస్ అలీ, నాయకులు చల్లా రఘురామిరెడ్డి, గడ్డం కిషోర్‌రెడ్డి, చల్లా శివారెడ్డి, ఎస్ఎంసీ కమిటీ ఛైర్మన్ కలువాయి మహేష్ పాల్గొన్నారు.

ఏఎస్ పేట: తహసీల్దారు కార్యలయంలో తహసీల్దారు శ్రీరామకృష్ణ, ఎంపీడివో కార్యాలయంలో ఎంపీపీ పద్మజారెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి, నాయబ్‌రసూల్, దర్గాలో ఈవో మహ్మమద్ హుసేన్, పీహెచ్‌సీలో మంజుల, ఏఎస్ పేట సచివాలయంలో సర్పంచ్ తాజున్నీసాబేగంలు జాతీయ పతాకం ఆవిష్కరించారు.

మర్రిపాడు: మండలకేంద్రంలోని ఎంపీడీవో, తహశీల్దారు, పోలీస్ స్టేషన్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

సంగం: తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు సోమ్లా నాయిక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పద్మావతమ్మ, ఎంపీడీవో గోపీ, సర్కిల్ కార్యాలయంలో సీఐ వేమారెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల్లో వైద్యాధికారి శ్రీనివాసులురెడ్డి, ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈ బీవీ కృష్ణ, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ శ్రీనివాసులురెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే వెంగారెడ్డిపాళెంలో సర్పంచి ఆనం ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అనంతసాగరం: ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సంపూర్ణమ్మ, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు వరప్రసాద్, గ్రంథాలయం వద్ద ఎంపీటీసీ అల్లంపాటి సుధాకర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. రేవూరు ఉన్నత పాఠశాలలో ఏపీజీబీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, బ్యాంకు మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ మల్లికార్జున పాల్గొన్నారు.

వింజమూరు : మండల కార్యాలయం, తహసీల్దారు కార్యాలయం, పంచాయతీ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. సుబ్రహ్మణ్య నవోదయ అకాడమీ నిర్వాహకులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

వరికుంటపాడు: తహసీల్దారు కార్యలయంలో తహసీల్దారు ఎస్ఎండీ హుస్సేన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తిరుపతయ్య, విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో షావుద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వెంకటలక్ష్మమ్మ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

దుత్తలూరు(ఉదయగిరి రూరల్): తహసీల్దారు, ఎంపీడీవో, వ్యవసాయ, ఎంఈవో, ఉపాధి హామీ, పోలీస్‌స్టేషన్‌లతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో అధికారులు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు. స్థానిక సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు 300 అడుగుల జాతీయ జెండాతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి దుత్తలూరు సెంటర్‌లోని జాతీయ రహదారిపై మానవహారం ఏర్పాటు చేశారు.

ఉదయగిరి రూరల్: పట్టణ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయా ధికారి అంజయ్య, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఎం.సుభద్ర, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శ్రీనివాసులు, మండలంలోని కొండాయపాళెం సచివాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి జాతీయ జెండా ఎగురవేసి, విద్యా ర్థులతో ర్యాలీ నిర్వహించారు. అలాగే పోలీసుస్టేషన్, వ్యవసాయ, వెలుగు, సబ్ రిజిస్ట్రార్, ఆర్టీసీ డిపో, మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలల తోపాటు అన్ని శాఖల్లో ఆయా శాఖల అధికారులు జెండాలు ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. గండిపాళెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఐటీడీపీ నియోజకవర్గ కన్వీనర్ రెడ్డిబత్తిన ఉమాసాయిరాం ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున నగదు అందజేశారు. జీ.అయ్యవారిపల్లి ప్రాథమిక పాఠశాల పారిశుధ్య కార్మికురాలు లక్ష్మమ్మను ఉపాధ్యాయులు బాబురెడ్డి, ఫణిరాజ్‌లు సన్మానించారు. ఉదయగిరి ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ ఛైర్మన్ షేక్ మహబూబ్‌బాషారూ.35 వేల విలువైన బహుమతులు పంపిణీ చేశారు.

సీతారామపురం: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో సర్పంచి కొడవటికంటి భాగ్యకుమారి జాతీయజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీతారామపురం ఎంపీటీసీ తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, దేవర వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్ పాల్గొన్నారు.


ఆత్మకూరు: తహసీల్దారు కార్యాలయంలో జెండా ఎగురవేసిన ఆర్డీవో మధులత


కలువాయి : జెండా ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం


ఏఎస్ పేట: ఎంపీడీవో కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న అధికారులు


సంగం: జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఇరిగేషన్ అధికారి, సిబ్బంది


అనంతసాగరం: బహుమతులు అందిస్తున్న ఏపీజీబీ మేనేజర్


ఉదయగిరి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జెండా వందనం చేస్తున్న న్యాయాధికారి అంజయ్య తదితరులు


వరికుంటపాడు: పెద్దిరెడ్డిపల్లిలో నిర్వహించిన ర్యాలీ


సీతారామపురం: జాతీయజెండాకు సెల్యూట్ చేస్తున్న అధికారులు, నాయకులు


ఉలవపాడు : త్రివర్ణ పతాకానికి సెల్యూట్ చేస్తున్న తహసీల్దార్ లావణ్య


మర్రిపాడు : జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి


వింజమూరులో విద్యార్థుల ర్యాలీ


కావలి రూరల్ : ఎంపీడీవో కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ తదితరులు

నేడు లక్ష కుంకుమార్చన

కావలి, ఆగస్టు 15: రాజువారి చింతలపాలెంలోని విజయదుర్గ ఆస్థానపీఠంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా లక్ష కుంకుమార్చన పూజలు నిర్వహించనున్నట్లు పీఠం వ్యవస్థాపకుడు పత్తి వీరబ్రహ్మయ్యస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొనే భక్తులకు పూజా సామగ్రి కూడా ఉచితంగా ఇస్తామన్నారు. మధ్యాహ్నం అన్నదానం ఉంటుందని తెలిపారు.

ఎస్ఐ బాజీరెడ్డికి ప్రతిభా అవార్డు

ఉలవపాడు : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన ఎస్సై బాజీరెడ్డికి ఉత్తమ ప్రతిభా పురస్కారం, ప్రశంసా పత్రాన్ని జిల్లా ఎస్పీ జీ కృష్ణకాంత్ అందచేశారు. గురువారం నెల్లూరులోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో అవార్డును అందచేశారు.

విద్యాభివృద్ధికి దాతల చేయూత

వరికుంటపాడు, ఆగస్టు 15: పెద్దిరెడ్డిపల్లి ఉన్నతపాఠశాలలో గురువారం నూతన భోజనశాలను ప్రారంభించారు. దాతలు బొబ్బా వెంకటసుబ్బారావుతో మరో పది మంది దాతలు రూ.2.50లక్షలతో ఈ భోజనశాలను నిర్మించారు. దాతలను గ్రామస్థులు, ఉపాధ్యాయులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అలాగే కార్యాలయ గదికి నెల్లూరులో నివాసం ఉండే షేక్ ఖాజావలి రంగులు వేయించారు. వీరితో పాటు ఆంగ్ల ఉపాధ్యాయుడు రావిళ్ల నాగార్జున గతేడాది పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ.10వేల ప్రోత్సాహక నగదు అందజేశారు. అదే గ్రామానికి చెందిన పచ్చవ చినవెంగయ్య పాఠశాలతో పాటు సమీప నార్త్‌కొండాయపాళెం, విరువూరు ఉన్నత పాఠశాలలకు రూ.10వేలు చొప్పున విద్యార్థుల బహుమతులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చలపతి, సర్పంచ్ అరవ మహేష్, టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి నాదిండ్ల రాజేంద్ర, ఏఎంసీ ఛైర్మన్ చిననాయబ్ రసూల్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల పంపిణీ

సంగం, ఆగస్టు 15: సిద్దీపురం అంగన్‌వాడీ కేంద్రానికి గ్రామానికి చెందిన గుడిపల్లి విలసిత తల్లిదండ్రులు గురువారం 10 ప్లాస్టిక్ కుర్చీలను పంపిణీ చేశారు.

ఉత్తమ సీహెచ్‌వోగా శ్రీనివాసరావు

లింగసముద్రం : లింగసముద్రం పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ అధికారి గుంటుపల్లి శ్రీనివాసరావును జిల్లాస్థాయి ఉత్తమ కమ్యూనిటీ అధికారి అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం నెల్లూరులో డీఎంహెచ్‌వో పీ పెంచలయ్య శ్రీనివాసులకు ప్రశంసాపత్రం అందజేశారు. ఇదే పీహెచ్‌సీ పరిధిలోని పెంట్రాల గ్రామంలో పనిచేస్తున్న షేక్ ఆలీషాకు ఉత్తమ ఆశాకార్యకర్తగా డీఎంహెచ్‌వో ప్రశంసాపత్రం అందజేశారు. వీరిని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివ, సిబ్బంది అభినందించారు.

నేటి నుంచి ఉత్సవాలు

ఉదయగిరి రూరల్: కృష్ణంపల్లి సీతారామచంద్ర ఆలయంలో శుక్రవారం నుంచి మంగళవారం వరకు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

బదిలీఓ అయిన సీఐకి సన్మానం

సంగం, ఆగస్టు 15: స్థానిక సర్కిల్ సీఐ వేమారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేస్తున్న రవినాయక్‌ను నెల్లూరు వీఆర్‌కు బదిలీ చేశారు. బదిలీపై వెళ్తున్న రవినాయక్‌ను గురువారం నూతన సీఐ వేమారెడ్డి, సర్కిల్ సబ్ ఇన్స్‌స్పెక్టర్లు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.


సీఐ రవినాయక్‌ను సన్మానిస్తున్న నూతన సీఐ, సర్కిల్ ఎస్ఐలు

విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

చేజర్ల, ఆగస్టు 15: పోలీస్ సిబ్బంది విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి క్రైమ్ వివరాలను ఎస్ఐ ప్రభాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రభాకర్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.